# కన్న తండ్రినే హతమార్చిన కుమారుడు

-అంతకున్ని రిమాండ్ కు తరలించిన పోలీసులు
-పెద్దేముల్ మండలం బాయిమీది తండాలో ఘటన



జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP

ఆదివారం 29 మార్చి 2026 | www.prajajyothinews.com | పేజీలు :10





# అత్యద్భుతమైన నగరాన్ని ... భావితరాలకు అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యం

-8 ఎకరాల్లో 700 కోట్లతో ఆలయాలను అభివృద్ధి చేస్తున్నాం

-తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

-గండిపేట మండలం మంచిరేవులలోని చారిత్రక వీరభద్రస్వామి ప్రాంగణంలో శ్రీ మచిలేశ్వర స్వామి, శ్రీ ఓంకారేశ్వర స్వామి ఆలయ పునర్నిర్మాణానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన

- పాల్గొన్న ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, ఎంపీ వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు ప్రకాష్ గౌడ్, కాలే యాదయ్య

రాజేంద్రనగర్, మార్చి 28 (ప్రజా జ్యోతి) మానవ తప్పిదాల వల్ల గొప్ప చరిత్ర కలిగిన హైదరాబాద్ కనుమరుగయ్యే ప్రమాదం నుంచి కాపాడి భవిష్యత్తరాలకు అత్యద్భుతమైన నగరాన్ని అం దించాలన్నదే ప్రభుత్వ సంకల్పమని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన ుముల రేవంత్ రెడ్డి చెప్పారు. శనివారం మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్మెంట్ ప్రాజెక్టులో భాగంగా మూసీ తీరం రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం మంచిరేవులలోని చారిత్రక వీరభద్రస్వామి ప్రాంగణంలో శ్రీ మచిలేశ్వర స్వామి, శ్రీ ఓంకారేశ్వర స్వామి ఆలయ పునర్నిర్మాణా నికి, అభివృద్ధి కార్యక్రమాలకు రాష్ట్ర ము ఖ్యమంత్రి ఎనుముల రేవం త్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కతో కలిసి శంకుస్థాపన చేశారు. ఆలయ ప్రాం గణంలో గోవు పూజ నిర్వహించి గోశాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతు ఒక చారిత్రాత్మక మందిరాన్ని నిర్మించుకోవడం ఒక చారిత్రక సందర్భం, ఏదో ఒక అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా ఇది జరుగుతుందని అనుకోవట్లేదని, శివుని ఆజ్ఞ లేనిదే చీమైనా కుట్టదు అంటారని, ఇది దైవేచ్ఛతో జరుగుతున్న కార్యక్రమమని అన్నారు. చరిత్రను గమనించినప్పుడు నదీ పరీవా హన ప్రాంతాలు, సముద్ర తీరాల్లోని ప్రాంతాలు అభివృద్ధిని సాధిం చాయి. తెలంగాణ సముద్ర తీరం లేని రాష్ట్రమని, రాష్ట్రంలో కృష్ణా, గోదావరి, ఈసా నదు లున్నా ఆ జలా లను సరిగా వినియోగి ంచుకోకపోవడం వల్ల కొన్ని తరాలు నష్టపో యాయని తెలిపారు.8 ఎకరాల్లో



## తెలంగాణ జాగృతిలోకి పార్టీలోకి భారీగా చేరికలు

-రాష్ట్రంలో రాజకీయ శూన్యతను పూరిస్తున్న కవితమ్మ నాయకత్వం

- వివిధ పార్టీల నుంచి 100 మందికి పైగా నేతల చేరిక

- యువత, మహిళలకు భరోసా జాగృతి నేతల వ్యాఖ్యలు

## బోయిన్‌పల్లి మార్కెట్ యార్డు సమస్యలపై ఎంపీ ఈటల రాజేందర్ ధర్నా

. 9 నెలలుగా కాంట్రాక్టర్‌కు చెల్లింపులేదని విమర్శలు

. టాయిలెట్లలో నీరు లేక మహిళల ఇబ్బందులు

. చెత్త తొలగింపు నిలిచిపోవడంతో దుర్వాసన వ్యాప్తి

. వ్యవసాయ మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్



# కంటోన్మెంట్ బోర్డు సమావేశంలో సమస్యలపై ఎమ్మెల్యే శ్రీగణేష్ ప్రస్తావన

. సమస్యల పరిష్కారంపై కీలక సూచనలు

. కమ్యూనిటీ హాళ్లు, హోర్డింగులపై ప్రతిపాదనలు

. ఎలివేటెడ్ కారిడార్ బాధితులకు మెరుగైన పరిహారం డిమాండ్

. రామన్నకుంట అభివృద్ధికి ఎన్వోసి కోరింపు





**బోయిన్ పల్లి, మార్చి 28 (ప్రజా జ్యోతి):** కంటోన్మెంట్ బోర్డు జనరల్ బాడీ సమావేశం శనివారం బ్రిగేడియర్ రాజీవ్ అధ్యక్షతన నిర్వహించబడింది. ఈ సమావేశానికి కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ ప్రత్యేక ఆహ్వానితుడిగా హాజరయ్యారు.సమావేశంలో ఎమ్మెల్యే శ్రీగణేష్ నియోజకవర్గానికి సంబంధించిన పలు కీలక సమస్యలను బోర్డు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు.ముఖ్యంగా, మంచినీటి సరఫరాను మెరుగుపరచేందుకు కొత్త పవర్ బోర్‌వెల్స్ ఏర్పాటు చేయాలని, పాత బోర్‌వెల్స్‌ను మరమ్మతు చేసి పాడైన మోటార్ల స్థానంలో కొత్త మోటార్లు అమర్చాలని సూచించారు.అదేవిధంగా, కంటోన్మెంట్ బోర్డు స్థలాలను గుర్తించి అందిస్తే రాష్ట్ర ప్రభుత్వం కమ్యూనిటీ హాళ్ల నిర్మాణానికి సిద్ధంగా ఉందని తెలిపారు. కంటోన్మెంట్ పరిధిలో ఏర్పాటు చేసే హోర్డింగుల విషయంలో చిరు వ్యాపారులకు అనుకూలంగా తక్కువ రేట్లు నిర్ణయించాలని, అధిక రుసుములతో వారిని ఇబ్బంది పెట్టవద్దని సూచించారు.రామన్నకుంట చెరువు అభివృద్ధి పనులకు త్వరితగతిన ఎన్వోసి మంజూరు చేయాలని ఆయన కోరారు. అలాగే, ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం కారణంగా ఇళ్లు, స్థలాలు కోల్పోతున్న వారికి తగిన పరిహారం అందించాలని, ప్రాజెక్ట్ విస్తరణ వివరాలను భూ నిర్వాసితులకు స్పష్టంగా తెలియజేయాలని పేర్కొన్నారు.ఈ సందర్భంగా, అసెంబ్లీలో తమ సమస్యలను ప్రస్తావించినందుకు భూ నిర్వాసితులు ఎమ్మెల్యే శ్రీగణేష్‌ను అభినందించారు. ప్రజల తరపున అసెంబ్లీలో సమస్యలను ప్రస్తావించడం తన బాధ్యత అని ఆయన పేర్కొన్నారు.ఈ సమావేశంలో కంటోన్మెంట్ బోర్డు సీఈఓ అరవింద్ కుమార్ ద్వివేది, బోర్డు నామినేటెడ్ సభ్యురాలు భానుక నర్మద మల్లికార్జున్ మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# సేవే నిజమైన పూజ... చీకట్లో ఉన్న దేవాలయానికి వెలుగులు

- ఎన్నో ఏళ్లుగా ఉన్న సమస్యకు పరిష్కారం

- రూ.50 వేలతో హనుమాన్ దేవాలయంలో లైటింగ్ ఏర్పాటు

- శ్రీరామ నవమి సందర్భంగా సేవా కార్యక్రమం

- గ్రామస్తుల ప్రశంసలు అందుకున్న వార్డు సభ్యుడు జంగిటి మహేందర్

- సర్పంచ్ చేతుల మీదుగా శాలువాతో సన్మానం



**మొయినాబాద్ :మార్చ్ 28 ( ప్రజా జ్యోతి)**మొయినాబాద్ మండలం కేతిరెడ్డిపల్లి గ్రామంలోని హనుమాన్ దేవాలయంలో ఎన్నో సంవత్సరాలుగా లైటింగ్ సౌకర్యం లేకపోవడంతో భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న గ్రామంలోని 5వ వార్డు సభ్యుడు జంగిటి మహేందర్ గొప్ప మనసుతో స్పందించి దేవాలయానికి లైటింగ్ ఏర్పాటుకు ముందుకొచ్చారు.స్వంత ఖర్చుతో సుమారు రూ.50 వేల రూపాయలు వెచ్చించి హనుమాన్ దేవాలయంలో విద్యుత్ లైటింగ్ ఏర్పాటు చేయించి దేవాలయాన్ని ప్రకాశవంతంగా మార్చారు. ఎన్నో సంవత్సరాలుగా ఉన్న సమస్యను పరిష్కరించి భక్తులకు సౌకర్యం కల్పించిన ఆయన సేవను గ్రామస్థులు అభినందిస్తున్నారు.శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకుని చేసిన ఈ సేవ గ్రామంలో ప్రత్యేకంగా నిలిచింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ జంగిటి మహేందర్‌ను శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు.గ్రామాభివృద్ధి కోసం ప్రజా ప్రతినిధులు ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడం ఆదర్శప్రాయమని గ్రామస్తులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో హనుమాన్ దేవాలయం కమిటీ సభ్యులు, గ్రామస్తులు, భక్తులు, పాలకవర్గం పాల్గొన్నారు.

# బోయిన్‌పల్లి మార్కెట్ యార్డు సమస్యలపై ఎంపీ ఈటల రాజేందర్ ధర్నా

. 9 నెలలుగా కాంట్రాక్టర్‌కు చెల్లింపులేదని విమర్శలు

. టాయిలెట్లలో నీరు లేక మహిళల ఇబ్బందులు

. చెత్త తొలగింపు నిలిచిపోవడంతో దుర్వాసన వ్యాప్తి

. వ్యవసాయ మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్



**బోయిన్‌పల్లి, మార్చి 28.(ప్రజా జ్యోతి):** మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ బోయిన్‌పల్లి కూరగాయాల మార్కెట్ యార్డులో నెలకొన్న సమస్యలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మార్కెట్ యార్డును జవహర్‌నగర్ చెత్త డంపింగ్ యార్డు తరహాలో తయారు చేశారని ఆయన విమర్శించారు.శనివారం మార్కెట్ యార్డులో కార్మికులు, వ్యాపారులతో కలిసి ఎంపీ ఈటల రాజేందర్ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫ్యూచర్ సిటీ, మూసి ప్రక్షాళన కోసం లక్షల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తామని చెప్పుకుంటూ, బోయిన్‌పల్లి మార్కెట్ యార్డులో చెత్త తొలగింపు కాంట్రాక్టర్‌కు గత 9 నెలలుగా నెలకు రూ.7 లక్షలు చెల్లించకపోవడం ఆశ్చర్యకరమన్నారు.మార్కెట్‌లో చెత్త పేరుకుపోయి దుర్వాసన వెదజల్లుతోందని, టాయిలెట్లలో నీటి సరఫరా లేక దుర్గంధం వ్యాపించిందని కార్మికులు, వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేశారు. డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా అస్తవ్యస్తంగా మారిందని, వేసవికాలంలో తాగునీటి కొరతతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు.మార్కెట్ యార్డుకు ప్రతి సంవత్సరం కోట్ల రూపాయల ఆదాయం వస్తున్నప్పటికీ, కనీస సదుపాయాలు లేక రైతులు, హమాలీలు, వ్యాపారులు ఇబ్బందులు పడుతున్నారని ఎంపీ ఈటల రాజేందర్ పేర్కొన్నారు. కాంట్రాక్టర్‌కు చెల్లింపులు చేయకపోవడంతో గత 15 రోజులుగా చెత్త తొలగింపు నిలిచిపోయిందని తెలిపారు.దీంతో మార్కెట్ యార్డు పరిసరాల్లో తీవ్ర దుర్గంధం వ్యాపించి, కార్మికులు మరియు వ్యాపారులు అనారోగ్యాలకు గురవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.టాయిలెట్ సదుపాయాల లేమితో మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఈ పరిస్థితికి బాధ్యత వహిస్తూ సంబంధిత వ్యవసాయ మంత్రి రాజీనామా చేయాలని ఈటల రాజేందర్ డిమాండ్ చేశారు.



# అక్రమ అరెస్టులకు వ్యతిరేకంగా ఆశా వర్కర్ల ఆగ్రహం

## హామీలు నెరవేర్చాలని రాష్ట్ర ప్రభుత్వానికి హెచ్చరిక



**బాలానగర్, మార్చి 28 (ప్రజా జ్యోతి) :** సైబరాబాద్ మున్సిపల్ కమిషనరేట్ పరిధిలోని బాలానగర్ మండలంలో ఆశా వర్కర్లపై జరిగిన అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ మేడ్చల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అనిత, రేవతి తెలిపారు. ప్రజల ఆరోగ్య సేవలకు అంకిత భావంతో పనిచేస్తున్న ఆశా వర్కర్లను ఈ విధంగా నిర్బంధించడం అన్యాయమని, ప్రజాస్వామ్య హక్కులను కాలరాయడమేనని ఆమె మండిపడ్డారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఆశా వర్కర్లు చాలా కాలంగా తమ న్యాయబద్ధమైన డిమాండ్ల సాధన కోసం శాంతియుతంగా పోరాటం చేస్తున్నారని, కానీ ప్రభుత్వం వారి సమస్యలను పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. తక్షణమే అక్రమంగా అరెస్టు చేసిన ఆశా వర్కర్లను విడుదల చేయాలని, వారిపై నమోదు చేసిన కేసులను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా, ఆశా వర్కర్లకు కనీస వేతనం అమలు చేయడం, ఉద్యోగ భద్రత కల్పించడం, పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించడం, పనికి తగిన గుర్తింపు ఇవ్వడం వంటి ప్రధాన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని వారు కోరారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను మరిచిపోకుండా అమలు చేయాలని, లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ప్రజల ఆరోగ్య వ్యవస్థలో ఆశా వర్కర్ల పాత్ర ఎంతో కీలకమని, గ్రామీణ ప్రాంతాల్లో వారు అందిస్తున్న సేవలు అమూల్యమని పేర్కొంటూ, అలాంటి వారిని అణచివేయడం కంటే వారి సమస్యలను పరిష్కరించడం ప్రభుత్వ బాధ్యతన్నారు. ఈ సంఘటనపై ప్రజాసంఘాలు, కార్మిక సంఘాలు స్పందించి ఆశా వర్కర్లకు మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు.

# మల్కాజిగిరి జిల్లా బార్ అసోసియేషన్ నూతన కమిటీకి ఘన సన్మానం



**కాప్రా సర్కిల్, మార్చి 28 (ప్రజా జ్యోతి)**మల్కాజిగిరి జిల్లా బార్ అసోసియేషన్ ఎన్నికల్లో గెలుపొందిన నూతన కమిటీ సభ్యులను శనివారం కుషాయిగూడలో అడ్వకేట్ పి. అజయ్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఆయన కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సభ్యులకు శాలువాలు కప్పి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అసోసియేషన్ అధ్యక్షుడు టి. రత్నయ్య, ఉపాధ్యక్షురాలు ప్రసన్న కుమారి, ప్రధాన కార్యదర్శి ఎస్. దుర్గా ప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కోర్టులో న్యాయవాదులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని తెలిపారు.కోర్టు సమస్యలు, సముదాయ భవనం నిర్మాణం, జూనియర్ న్యాయవాదుల ఇబ్బందులు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని పేర్కొన్నారు. అలాగే ప్రజలకు న్యాయ అవగాహన కల్పించే ఉద్దేశంతో కోర్టు వ్యవస్థ, కేసుల పరిష్కారం వంటి విషయాలపై సదస్సులు నిర్వహిస్తామని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు ఎం. హరికృష్ణ, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీ బి.ఎన్. పవన్ కుమార్ తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

# శ్రీవారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి

**-నార్సింగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆనేగౌని శ్రీకాంత్ గౌడ్**

**- తిరుమల శ్రీవారిని దర్శించుకున్న మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీకాంత్ గౌడ్ కుటుంబ సభ్యులు**



**రాజేంద్రనగర్,మార్చి 28 (ప్రజా జ్యోతి)** శ్రీవారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని నార్సింగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆనేగౌని శ్రీకాంత్ గౌడ్ అన్నారు.శనివారం విఐపి బ్రేక్ దర్శనం సమయంలో నార్సింగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీకాంత్ గౌడ్ కుటుంబ సభ్యులు స్వామి వారిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ శంషాబాద్ మండలం ప్రజల సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని స్వామివారిని వేడుకున్నానట్లు తెలిపారు. తనతో పాటు వచ్చిన కుటుంబ సభ్యులు, స్నేహితులతో కలిసి స్వామి వారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆనేగౌని నరసింహ గౌడ్, శంకర్ గౌడ్, శ్రీధర్ గౌడ్, ప్రవీణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఫ్యూచర్ సిటీ రోడ్డు పనుల్ని అడ్డుకున్న రైతులు

**ఎల్ అండ్ టి రోడ్డు పనులు చట్ట వ్యతిరేకం**

**రోడ్డు పనుల కోసం అనుమతి ఇచ్చింది ఎవరు**




**యాచారం, మార్చి 28 (ప్రజాజ్యోతి):** ఫ్యూచర్ సిటీ గ్రీన్ ఫీల్డ్ రోడ్డు పనులను రైతులు అడ్డుకున్నారు. శనివారం మర్లకుంటతండాలో గ్రీన్ ఫీల్డ్ రోడ్డు విస్తరణ పనుల కోసం వచ్చిన ఎల్ అండ్ టి అధికారులను రైతులంతా అడ్డగించారు. గిరిజన రైతులంతా తమ భూముల్లో నుంచి రోడ్డు వేసేది లేదని అడ్డుకున్నారు. ఏది ఏమైనా రోడ్డు పనుల కోసం తమ భూముల్ని ఇచ్చేది లేదంటూ రైతులు పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు. ఫార్మాసిటీ వ్యతిరేక పోరాట కమిటీ సమన్వయకర్త కవుల సరస్వతి ఇతర రైతులు మాట్లాడారు. రోడ్డు పనులు చేపట్టడానికి వచ్చిన ఎల్ అండ్ టి అధికారులు కోర్టు ఆదేశాలను ధిక్కరిస్తున్నారని రోడ్డు పనులు చట్ట వ్యతిరేకమని అన్నారు. సర్వేనెంబర్ 92 తో పాటు ఇతర ఈ ప్రాంతాల్లోని రైతుల భూములపై కోర్టులో స్టే వుందని చెప్పారు. అసైన్డ్ భూములు, పట్టా భూములలో డబ్ల్యూపీ 70 ఆఫ్ 20, 22 లో కేసులు నడుస్తూనే ఉన్నాయని చెప్పారు. వీటన్నిటి నేపథ్యంలో ఎల్ అండ్ టి కి రోడ్డు పనుల కోసం ఎవరు అనుమతులు ఇచ్చారని రైతులంతా ప్రశ్నించారు. రోడ్డు పనుల నిర్వహణ కోసం ఆర్డర్ ప్రతులు ఉన్నాయా చూపించండి అంటూ అధికారుల్ని నిలదీశారు. దీంతో ఎల్ అండ్ టి అధికారులు చేసేదేమీ లేక వచ్చిన మార్గంలో కాకుండా. మరో మార్గంలో వెనుదిరిగారు.

# చరిత్ర కలిగిన హైదరాబాద్ అత్యద్భుతమైన నగరాన్ని భావితరాలకు అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యం

**-ఒక చారిత్రాత్మక మందిరాన్ని నిర్మించుకోవడం ఒక చారిత్రక సందర్భం**

**-8 ఎకరాల్లో 700 కోట్లతో ఆలయాలను అభివృద్ధి చేస్తున్నాం**

**-తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

**-గండిపేట మండలం మంచిరేవులలోని చారిత్రక వీరభద్రస్వామి ప్రాంగణంలో శ్రీ మచిలేశ్వర స్వామి, శ్రీ ఓంకారేశ్వర స్వామి ఆలయ పునర్నిర్మాణానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన**

**- పాల్గొన్న ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, ఎంపీ వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు ప్రకాష్ గౌడ్, కాలే యాదయ్య**










**రాజేంద్రనగర్, మార్చి 28 (ప్రజా జ్యోతి)** మానవ తప్పిదాల వల్ల గొప్ప చరిత్ర కలిగిన హైదరాబాద్ కనుమరుగయ్యే ప్రమాదం నుంచి కాపాడి భవిష్యత్తరాలకు అత్యద్భుతమైన నగరాన్ని అందించాలన్నదే ప్రభుత్వ సంకల్పమని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చెప్పారు. శనివారం మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్మెంట్ ప్రాజెక్టులో భాగంగా మూసీ తీరం రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం మంచిరేవులలోని చారిత్రక వీరభద్రస్వామి ప్రాంగణంలో శ్రీ మచిలేశ్వర స్వామి, శ్రీ ఓంకారేశ్వర స్వామి ఆలయ పునర్నిర్మాణానికి, అభివృద్ధి కార్యక్రమాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కతో కలిసి శంకుస్థాపన చేశారు. ఆలయ ప్రాంగణంలో గోవు పూజ నిర్వహించి గోశాలను ప్రారంభించారు. ఈ సందర్బంగా ముఖ్యమంత్రి మాట్లాడుతు ఒక చారిత్రాత్మక మందిరాన్ని నిర్మించుకోవడం ఒక చారిత్రక సందర్భం, ఏదో ఒక అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా ఇది జరుగుతుందని అనుకోవట్లేదని, శివుని ఆజ్ఞ లేనిదే చీమైనా కుట్టదు అంటారని, ఇది దైవేచ్ఛతో జరుగుతున్న కార్యక్రమమని అన్నారు. చరిత్రను గమనించినప్పుడు నదీ పరీవాహన ప్రాంతాలు, సముద్ర తీరాల్లోని ప్రాంతాలు అభివృద్ధిని సాధించాయి. తెలంగాణ సముద్రతీరం లేని రాష్ట్రమని, రాష్ట్రంలో కృష్ణా, గోదావరి, ఈసా నదులున్నా ఆ జలాలను సరిగా వినియోగించుకోకపోవడం వల్ల కొన్ని తరాలు నష్టపోయాయని తెలిపారు.8 ఎకరాల్లో 700 కోట్లతో ఆలయాలను అభివృద్ధి చేస్తున్నామని, ఈ ప్రాంతానికి 1400 ఏళ్ల చరిత్ర ఉందని, ఈ చరిత్ర కనుమరుగు కాకుండా భవిష్యత్ తరాలకు అందించాలన్నదే ప్రభుత్వ ఆలోచన, మూసీ నది పునరుజ్జీవింపై చాలా మంది ప్రయత్నించారని, కారణాలు ఏవైనా ఆ ప్రయత్నాలు ముందుకు సాగలేదని, ఆ అవకాశం మనకు దక్కడం అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు. ఎన్ని విమర్శలు వచ్చినా, అడ్డంకులు సృష్టించినా దేవుడే వాటిని తొలగిస్తాడని అన్నారు. చరిత్రను గమనిస్తే నది పరీవాహకంలోనే నాగరికత అభివృద్ధి చెందింది, సముద్ర పరీవాహకంలో వ్యాపారం, ఆర్థిక అభివృద్ధి జరిగిందని, దేశంలో సముద్రపు ఒడ్డు లేని రాష్ట్రం తెలంగాణ ఒక్కటే, మూసా, ఈసా నదులు ఉన్నా సరైన విధంగా ఉపయోగించుకోలేదు. మానవ తప్పిదాలతోనే మూసీ కాలుష్యకారకంగా మారిందని, గొప్ప చరిత్ర కలిగిన హైదరాబాద్ చరిత్ర కనుమరుగయ్యే పరిస్థితి దాపురించిందని, ఢిల్లీ లాంటి నగరాల్లో కాలుష్యంతో జన జీవనం స్తంభించిన పరిస్థితి, అలాంటి నగరాల నుంచి మనం నేచుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. హైదరాబాద్ నగరం మత సామరస్యానికి వేదిక మూసీ పరీవాహకంలో చారిత్రక శివాలయాన్ని పునర్నిర్మించాలని ఈశ్వరుని ఆశీర్వాదంతో పనులు మొదలుపెట్టామని, మూసీ పరివాహకంలో మతసామరస్యానికి చిహ్నంగా ఒక మసీదు, నాగోల్ ప్రాంతంలో ఒక చర్చిని నిర్మించబోతున్నామన్నారు. పురాణాపూల్ వద్ద మసీదు, గౌలిగూడ సమీపంలో గురుద్వారా నిర్మిస్తామని తెలిపారు. గోదావరి జలాలను తరలించి మూసీలో నిరంతరం నీరు పారేలా చర్యలు తీసుకుంటున్నామని, మూసీ కాలుష్యంతో నల్లగొండ జిల్లా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, మానవ తప్పిదాలను సరిద్దిద్దకపోతే చరిత్ర మనల్ని క్షమించదని తెలిపారు. రామప్ప శివుడి సాక్షిగా మూసీ ప్రక్షాళన చేసి ఈ ప్రాంతాన్ని దక్షిణ కాశీగా తీర్చిదిద్దుతామని, ఇది ఓట్ల కోసం.. నోట్ల కోసం చేస్తున్న పని కాదని, దేవుడి ఇచ్చిన గొప్ప అవకాశమని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీ వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు ప్రకాష్ గౌడ్, కాలె యాదయ్య, కుంభం అనిల్ కుమార్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు, డీజీపీ శివధర్ రెడ్డి,ఎంఆర్డిసిఎల్ ఎండీ ఈవీ నర్సింహారెడ్డి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి, ఇతర ఉన్నతాధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పేదల ఆరోగ్యానికి ప్రభుత్వ సహాయం కొండంత అండ

**ఉప్పల్ మార్చ్ 28 ప్రజా జ్యోతి** ఈరోజు ఉప్పల్ నియోజకవర్గ వెంకట్ రెడ్డి నగర్ డివిజన్ , రాష్ట్ర నాయకులు పసుల ప్రభాకర్ రెడ్డి డివిజన్ మాజీ అద్యక్షులు డాక్టర్ బి వి చారి అద్వర్యంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అదేశాల మేరకు లబ్ధిదారుడు వెంకట్ రెడ్డి నగర్ డివిజన్ కు చెందిన సాయి కృష్ణ కు 200000/-( రెండు లక్షల రూపాయల ) విలువైన ౹ూజ చెక్కులను స్వయంగా పంపిణీ చేయడం జరిగింది.ఆరోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతూ భారీ ఖర్చులతో సతమతమవుతున్న నిరుపేద కుటుంబాలకు ఈ చెక్కులు ఆర్థిక భరోసానిస్తాయని తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా లబ్ధిదారులతో వ్యక్తిగతంగా మాట్లాడి, వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకోవడం జరిగింది. వారందరూ త్వరగా కోలుకుని పూర్తి ఆరోగ్యంతో ఉండాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాం అన్నారు ఈ కార్యక్రమంలో నరేందర్ రాజుచెట్టుకూరి దినేష్ కుమార్, యాకాంత్,గణేష్ నేత,మద్దూరి శ్రీనివాస్ పాల్గొన్నారు



# భారతీయుల శక్తిని తెలియజేసిన గేయం వందేమాతరం

**-ఉస్మానియా యూనివర్సిటీ మాథమాటిక్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ రామకృష్ణ**

**-ఏబీవీపీ ఆధ్వర్యంలో శంషాబాద్ లో వైఎన్ఆర్ గార్డెన్లో వందేమాతరం 150వ వార్షికోత్సవాలు**



**రాజేంద్రనగర్, మార్చి 28 (ప్రజా జ్యోతి)** భారతీయుల శక్తిని తెలియజేసిన గేయం వందేమాతరం అని ఉస్మానియా యూనివర్సిటీ మాథమాటిక్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ రామకృష్ణ అన్నారు.రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లోని వైఎన్ఆర్ గార్డెన్లో వందేమాతరం 150వ వార్షికోత్సవాలను పురస్కరించుకొని ఏబీవీపీ శంషాబాద్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సామూహిక వందేమాతర గేయాలాపన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన మహానగర ప్రాముఖ్ డాక్టర్ రామకృష్ణ, ఏబీవీపీ విభాగ్ కన్వీనర్ కోటి ప్రదీప్, జిల్లా కన్వీనర్ దార పవన్ కళ్యాణ్ హాజరై మాట్లాడుతూవందేమాతరం 150వ చారిత్రక ఘట్టానికి మనం సాక్షులుగా నిలిచామన్నారు. ఈ కార్యక్రమం విద్యార్థుల నిబద్ధతను తెలియజేయడంతో పాటు భావితరాలకు కూడా ఉపయోగపడుతుందన్నారు. దేశం సర్దార్ పటేల్, బిర్సా ముండా 150వ జయంతి ఉత్సవాలను జరుపుకొంటోందన్నారు. వందేమాతరం రాసిన వేళ భారత్ బానిసత్వంలో ఉందన్నారు. దానికి 100 ఏళ్లు పూర్తయిన వేళ భారత్ రాజ్యాంగం గొంతు నొక్కేశారన్నారు. ఏ వందేమాతరం భారత్ కు స్వేచ్ఛావాయువులు ఇచ్చేందుకు ఉపయోగపడిందో.. దాని 100 ఏళ్ల సమయంలో చీకటికాలం నడిచిందన్నారు. 1947లో ఇదే గేయం మనకు స్వాతంత్ర్యం ఇప్పించిందన్నారు.వందేమాతరం కేవలం రాజకీయ స్వేచ్ఛా మంత్రం కాదన్నారు. వేదకాలం నుంచి ఈ భూమి నా తల్లి, నేను భూమి పుత్రుడను అని చెబుతుందన్నారు. బ్రిటిష్ వారు భారతీయుల్లో ఆత్మన్యూనత నింపేశారన్నారు. ఆ సమయంలో బంకించంద్ర ఛటర్జీ భారతీయుల శక్తిని తెలియజేసేలా ఈ గీతాన్ని రచించారన్నారు. పరాయి పాలనలో ఉన్న భారతీయుల్లో ఇది ఎన్నో ఆశలు నింపిందన్నారు. తమ పోరాటం కేవలం భూమి, అధికారం కాదని.. బానిసత్వ సంకెళ్లను తెంచుకొని సంస్కృతిని పునరుజ్జీవింపజేయడానికే అన్న సందేశాన్ని ఇచ్చిందన్నారు. ఆంగ్లేయులు విభజించి పాలించే మార్గాన్ని ఎంచుకొన్నారన్నారు. ఇందుకు బెంగాల్ ను ప్రయోగశాలగా మార్చారన్నారు. బెంగాల్ శక్తి దేశానికి ప్రేరణగా నిలుస్తుందని. అందుకే ఆ రాష్ట్రాన్ని ముక్కలు చేస్తే.. దేశం విడిపోతుందని అంచనా వేశారన్నారు. దీనికి అనుగుణంగానే బెంగాల్ విభజన జరిగిందన్నారు. బ్రిటిష్ వారు ఈ పాపం చేసిన సమయంలో వందేమాతరం ఓ శిలలా ఎదురొడ్డి నిలిచిందన్నారు. ఆ నినాదమే ప్రజల్లో ప్రేరణ నింపిందన్నారు. ఇది భారత్ బలహీనపడకుండా.. మరింత బలోపేతం చేసిందన్నారు. బెంగాల్ విభజన జరిగినా,ఓ పెద్ద స్వదేశీ ఉద్యమం పుట్టుకొచ్చిందన్నారు. వందేమాతరం అన్నిచోట్ల మార్మోగింది అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ జిల్లా కన్వీనర్ దార పవన్ కళ్యాణ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భరత్ కుమార్, గర్ల్స్ కో కన్వీనర్ మేఘన, టౌన్ జాయింట్ సెక్రటరీ సంతోష్, పవన్, వేణు చారి, చైతన్య, భరత్, పవన్, మహేష్, యశ్వంత్,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# డంపింగ్ యార్డ్ దుర్వాసనతో బలి కావాల్సిందేనా? కార్మిక నగర్ వ్యవస్థాపకుడు కన్నయ్య రాజు మృతి పై ఆవేదన



**జవహర్ నగర్, మార్చి 28 (ప్రజా జ్యోతి)**జీహెచ్ఎంసీ పరిధిలోని జవహర్ నగర్ డివిజన్లో కార్మిక నగర్ వ్యవస్థాపకుడు కన్నయ్య రాజు మృతి సహజ మరణం కాదని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సమీపంలోని డంపింగ్ యార్డ్ నుంచి వస్తున్న తీవ్ర దుర్వాసన, కాలుష్యం కారణంగా ఆయన ఊపిరితిత్తులు దెబ్బతిని అకాల మరణం చెందారని బస్తీవాసులు ఆరోపిస్తున్నారు.కన్నయ్య రాజు మృతదేహానికి చివరి నివాళులు అర్పించేందుకు వందలాది మంది ప్రజలు, ప్రగతి నగర్ కాలనీ అసోసియేషన్ సభ్యులు, స్థానికులు, వివిధ రాజకీయ పార్టీల నాయి ˇకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, కార్మికులు, కర్షకులు, స్నేహితులు, జర్నలిస్టులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. అంతిమయాత్రలో పాల్గొన్న వారంతా తీవ్ర విషాదంలో మునిగి కన్నీరు మున్నీరయ్యారు.డంపింగ్ యార్డ్ సమీపంలో నివసిస్తున్న పేద ప్రజలు వాయు, నీరు, భూమి కాలుష్యాల వల్ల అనేక ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని స్థానికులు తెలిపారు. ముఖ్యంగా హానికర వాయువులు (హైడ్రోజన్ సల్ఫైడ్, మీథేన్) కారణంగా దగ్గు, ఆస్తమా, శ్వాసకోశ ఇన్ఫెక్షన్లు, క్యాన్సర్ వంటి వ్యాధులు విస్తరిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే కలుషిత నీటి కారణంగా థైరాయిడ్, టైఫాయిడ్, విరేచనాలు, వైరల్ వ్యాధులు పెరుగుతున్నాయని పేర్కొన్నారు.కన్నయ్య రాజు కూడా గత కొద్ది రోజులుగా శ్వాసకోశ సమస్యలతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందినప్పటికీ, చివరకు ఊపిరాడక మృతి చెందినట్లు బస్తీవాసులు తెలిపారు. డంపింగ్ యార్డ్ కారణంగా ఇప్పటికే పలువురు ప్రాణాలు కోల్పోయారని వారు ఆరోపించారు.ఈ నేపథ్యంలో డంపింగ్ యార్డ్ వల్ల కలుగుతున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని స్థానికులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.కన్నయ్య రాజు అంతిమయాత్ర డప్పు చప్పుళ్ల మధ్య భారీ ర్యాలీగా సాగి అంబేద్కర్ నగర్ స్మశాన వాటికకు చేరుకుంది. అక్కడ ఆయనకు సహచరులు, అభిమానులు చివరి వీడ్కోలు తెలిపారు.

# గ్రామీణ యువత క్రీడల్లో రాణించాలి

**- చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య**

**- దామరగిద్దలో జిల్లా స్థాయి వాలీబాల్ టోర్నీ ప్రారంభం**

**చేవెళ్ల, మార్చి 28 (ప్రజా జ్యోతి):** యువత క్రీడల్లో రాణించి ఉన్నత స్థాయికి ఎదగాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య సూచించారు. చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని దామరగిద్ద వార్డులో నిర్వహిస్తున్న 7 వ జిల్లా స్థాయి 'ఓపెన్ టు ఆల్' వాలీబాల్ టోర్నమెంట్--2026ను శనివారం ఎమ్మెల్యే యాదయ్య ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దేవర సమత వెంకట్ రెడ్డి, 15 వ వార్డు కౌన్సిలర్ శైలజ ఆగి రెడ్డి, స్థానిక కౌన్సిలర్ తాళ్లపల్లి నర్సింలుతో కలిసి టోర్నీకి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంత యువత క్రీడల్లో రాణించాలని సూచించారు. క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణను పెంపొందిస్తాయని, గ్రామీణ స్థాయిలో ఇలాంటి టోర్నమెంట్లు నిర్వహించడం ద్వారా ప్రతిభావంతులైన క్రీడాకారులు వెలుగులోకి వస్తారని పేర్కొన్నారు. టోర్నమెంట్ ప్రారంభంతో దామరగిద్దలో క్రీడా ఉత్సాహం నెలకొంది. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ రాము గౌడ్, కౌన్సిలర్లు మద్దెల శ్రీనివాస్, గోపాల్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, దయాకర్, మాజీ సర్పంచులు మధుసూదన్ గుప్తా, శంకర్, మాజీ ఉపసర్పంచ్ మాల వెంకటయ్య, డీసీసీ ఉపాధ్యక్షుడు బండారి ఆగి రెడ్డి, మాజీ సొసైటీ చైర్మన్లు దేవర వెంకట్ రెడ్డి, గోనె ప్రతాప్ రెడ్డి, సీనియర్ నాయకులు ప్రతాప్ రెడ్డి, ప్రభు గుప్తా, మచన్‌పల్లి, దొడ్డి అంజయ్య, దొడ్డి సత్తయ్య, దొడ్డి మల్లేష్, మంగలి అంజయ్య, బోడ అంజయ్య తదితరులు పాల్గొన్నారు. యువత, క్రీడాకారులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.



# బార్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీగా ఎల్లని శివ ప్రసాద్ గౌడ్ ఘనవిజయం



**శేరిలింగంపల్లి,మార్చి 28 (ప్రజాజ్యోతి):** కూకట్‌పల్లి కోర్టు ప్రాంగణంలో గురువారం నిర్వహించిన బార్ అసోసియేషన్ ఎన్నికల్లో ఎల్లని శివ ప్రసాద్ గౌడ్ జాయింట్ సెక్రటరీగా భారీ మెజారిటీతో విజయం సాధించారు. బ్యాలెట్ పద్ధతిలో జరిగిన ఈ ఎన్నికల్లో ఆయన తన ప్రత్యర్థిపై స్పష్టమైన ఆధిక్యతను ప్రదర్శించి పదవిని కైవసం చేసుకున్నారు.విజయం అనంతరం తోటి న్యాయవాదులు శివ ప్రసాద్ గౌడ్‌ను పూలమాలలు,శాలువాలతో ఘనంగా సన్మానించారు. బాణసంచా కాల్చి, మిఠాయిలు పంచుతూ తమ హర్షాన్ని వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా శివ ప్రసాద్ గౌడ్ మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి ఓటు వేసి గెలిపించిన ప్రతి న్యాయవాదికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.న్యాయవాదులు నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటాను.బార్ అసోసియేషన్ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తాను.న్యాయవాదులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి మొదటి ప్రాధాన్యతనిస్తూ,నా కర్తవ్యాన్ని బాధ్యతాయుతంగా నిర్వహిస్తాను, అని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో న్యాయవాదులు, మిత్రులు మరియు అభిమానులు పాల్గొని ఆయనకు అభినందనలు తెలిపారు.

# బీజేపీ జిల్లా కార్యదర్శి కృష్ణ గౌడ్ కు సన్మానం



**చేవెళ్ల, మార్చి 28 (ప్రజా జ్యోతి):** బీజేపీ జిల్లా కార్యదర్శిగా నియమితులైన గౌండ్ల కృష్ణ గౌడ్‌ను దేవుని ఎర్రవల్లి 3 వ వార్డు కౌన్సిలర్ కరికే మీనాక్షి సత్యనారాయణ బిజెపి నాయకులు శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం ఆయనను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గౌండ్ల కృష్ణ గౌడ్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. ఆయనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి పార్టీకి మరింత గుర్తింపు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ అధ్యక్షుడు చీర శ్రీనివాస్, రాఘవేందర్, మాణిక్యం గౌడ్, రమేష్, రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎంపీ రంజిత్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



**ఎల్బీనగర్ (ప్రజా జ్యోతి) ప్రతినిధి:**చేవెళ్ల మాజీ ఎంపీ రంజిత్ రెడ్డి తల్లి ఇటీవల పరమపదించడంతో, వారి కుటుంబాన్ని పరామర్శించేందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అన్నగారు అనుముల తిరుపతి రెడ్డి వెళ్లారు.ఈ సందర్భంగా వనస్థలిపురం డివిజన్ మాజీ కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్ రెడ్డి కూడా ఆయనతో కలిసి రంజిత్ రెడ్డి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.అలాగే ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్ రెడ్డి మరియు సుఖ జీవన్ రెడ్డి మద్ది కర్ణాకర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా అనుముల తిరుపతి రెడ్డి మరియు వనస్థలిపురం డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్ రెడ్డి రంజిత్ రెడ్డి కుటుంబ సభ్యులతో కాసేపు మాట్లాడి, వారి తల్లిగారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

## బోయిన్ పల్లి సెంటర్ పాయింట్‌లో కళ్లజోళ్ల దుకాణంలో అగ్నిప్రమాదం

- మంటలను అదుపులోకి తీసుకువస్తున్న అగ్నిమాపక సిబ్బంది
- యజమాని నిర్లక్ష్యం తో అగ్ని ప్రమాదం



**బోయిన్ పల్లి, మార్చి 28 (ప్రజా జ్యోతి):**బోయిన్ పల్లి సెంటర్ పాయింట్ వద్ద ఉన్న ఓ కళ్లజోళ్ల దుకాణంలో శనివారం ఉదయం అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. "స్పెక్ట్స్ వేర్" అనే కళ్లజోళ్ల దుకాణంలో అకస్మాత్తుగా భారీగా పొగలు రావడంతో స్థానికులు అప్రమత్తమయ్యారు.క్షణాల్లోనే దుకాణం అంతటా దట్టమైన పొగలు వ్యాపించి మంటలు చెలరేగడంతో పరిసర ప్రాంతాల్లో భయాందోళనలు నెలకొన్నాయి.సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది వెంటనే ఘటనాస్థలానికి చేరుకుని రెండు ఫైర్ ఇంజన్ల సహాయంతో మంటలను అదుపులోకి తీసుకొచ్చారు.ఈ ప్రమాదంలో దుకాణంలోని అద్దాలు, ఫర్నిచర్ పూర్తిగా ధ్వంసమయ్యాయి.ప్రమాదానికి గల కారణాలపై అగ్నిమాపక శాఖ అధికారులు విచారణ చేపట్టారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న కార్ఖానా పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## రాజీ మార్గంలో కేసులను పరిష్కరించుకోవాలి

- జాతీయ లోక్ అదాలత్ లో 3,268 కేసుల పరిష్కారం
-రాజేంద్రనగర్ మండల న్యాయసేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా అదనపు జడ్జి ఆంజనేయులు




**రాజేంద్రనగర్, మార్చి 28 (ప్రజా జ్యోతి)** పెండింగ్ లో ఉన్న కేసులు రాజీ పడదగిన సివిల్, క్రిమినల్ కేసులను రాజీ మార్గం ద్వారా పరిష్కారం చేసుకోవాలని రాజేంద్రనగర్ మండల న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ మరియు జిల్లా అదనపు జడ్జి ఆంజనేయులు తెలియజేసారు. ఈ నెల 23 నుండి 28 వరకు జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ కోర్టు భవనముల సముదాయం లో నిర్వహించారు. ఇందులో భాగంగా మొత్తం 3,268 కేసులను పరిష్కరించారు, వాటిలో రాజీ పడిన కేసులు 174, అడ్మిషన్ కేసులు 435, విద్యుత్ చౌర్యం కేసులు 142, డ్రేంకన్ డ్రైవ్ కేసులు 2428 పరిష్కరించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సీనియర్ జడ్జి రాధిక, అదనపు న్యాయమూర్తులు నీలిమ, నరేష్, రత్నకుమారి, శోభ, వేణుగోపాల్ రెడ్డి, ఏపిపిలు క్రిష్ణ మూర్తి, ప్రవీణ్ నాయక్, సంగీత, బార్ అసోసియేషన్ అధ్యక్షులు కాసోజు యాదగిరి, కార్యదర్శి బందయ్య, లోక్ అదాలత్ సభ్యులు, పాండురంగా రెడ్డి, ప్రవీణ్ కుమార్, శ్రీధర్ రెడ్డి, సుదర్శన్, వెంకట్ రెడ్డి, వరప్రసాద్, శ్రీనివాసులు, సుజాత, సుధాకర్ రెడ్డి, శ్రీ శైలం, జ్ఞనేశ్వర్ చారి, కోర్టు సిబ్బంది సునీత, సత్యనారాయణ, రవీందర్, వెంకట రంగారెడ్డి, నరేష్ గౌడ్, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల సీట్ సాధించిన శివానికి ఘనంగా సన్మానం
### - ఉప సర్పంచ్ సతీష్ కుమార్



**బషీరాబాద్ మార్చి 28 ప్రజా జ్యోతి** బషీరాబాద్ మండలం జలాల్ పూర్ యుపిఎస్ పాఠశాల చెందిన శివాని తెలంగాణ గురుకుల పాఠశాల పరీక్ష ఫలితాల్లో 5వ తరగతి సీటు సాధించడం జరిగింది. ఇట్టి విషయాన్ని తెలుసుకున్న గ్రామ ఉపసర్పంచ్,(బషీరాబాద్ మండల్ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్) సతీష్ కుమార్ శివానికి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంలో ఉప సర్పంచ్ మాట్లాడుతూ మా మారుమూల గ్రామంలోగురుకుల ఐదవ తరగతి సీటు సాధించినందుకు చాలా సంతోషంగా ఉందని అన్నారు. మట్టిలో మాణిక్యాలు ఏ పుట్టలో ఏముంటుందో తెలియదు కాబట్టి మంచిగా చదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని తల్లిదండ్రుల గురువుల, గ్రామం పేరు నిలబెట్టాలని సూచించారు. శివాని లాగా మన గ్రామం నుండి శివాని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శివ,శివప్ప, బిచ్చప్ప, వెంకటప్ప, శివప్ప, గ్రామ యువకులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ జాగృతిలోకి పార్టీలోకి భారీగా చేరికలు

-రాష్ట్రంలో రాజకీయ శూన్యతను పూరిస్తున్న కవితమ్మ నాయకత్వం
- వివిధ పార్టీల నుంచి 100 మందికి పైగా నేతల చేరిక
- యువత, మహిళలకు భరోసా జాగృతి నేతల వ్యాఖ్యలు



**మొయినాబాద్ : మార్చ్ 28 (ప్రజా జ్యోతి)** తెలంగాణ జాగృతి పార్టీ బలోపేతమే లక్ష్యంగా రంగారెడ్డి జిల్లాలో భారీగా చేరికలు జరిగాయి. శనివారం నగరంలోని తెలంగాణ జాగృతి ప్రధాన కార్యాలయంలో రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు రూప్ సింగ్, జిల్లా అధ్యక్షుడు కప్పాటి పాండురంగా రెడ్డి సమక్షంలో, జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు కె. శివశంకర్ ఆధ్వర్యంలో చేవెళ్ల మరియు కల్వకుర్తి నియోజకవర్గాలకు చెందిన వివిధ పార్టీల నుంచి సుమారు 100 మందికి పైగా ముఖ్య నాయకులు, కార్యకర్తలు తెలంగాణ జాగృతిలో చేరారు.ఈ సందర్భంగా నాయకులు కొత్తగా చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. రాష్ట్ర అధికార ప్రతినిధి నల్లమల్ల శ్రీకాంత్ గౌడ్, రాష్ట్ర కార్యదర్శులు దూకుంట్ల నరేష్, వరలక్ష్మి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.జిల్లా అధ్యక్షుడు కప్పాటి పాండురంగా రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రం కీలకమైన దశలో ఉందని, ప్రజలు ఆశించే అభ్యుదయ నాయకత్వాన్ని అందించేందుకు కవితమ్మ నాయకత్వంలోని తెలంగాణ జాగృతి సిద్ధంగా ఉందన్నారు. ఉద్యమ కాలం నుంచి తెలంగాణ సంస్కృతి, అస్తిత్వాన్ని ప్రపంచానికి పరిచయం చేసిన కవితమ్మ ఇప్పుడు రాజకీయంగా బలమైన ప్రత్యామ్నాయంగా ఎదుగుతున్నారని తెలిపారు.పార్టీ కేవలం నినాదాలకు పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో ప్రజల సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తుందని, యువత, మహిళలు, బడుగు బలహీన వర్గాలకు ఈ పార్టీ ఒక ఆశాకిరణంగా మారుతుందని పేర్కొన్నారు. రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రగతిశీల మార్గంలో ముందుకు సాగుతామని స్పష్టం చేశారు.పార్టీలో చేరిన వారిలో సంగేరి నగేష్, పుట్నాల పరమేష్ గౌడ్, గుణాల మాధవ రెడ్డి, గౌరవ్ కుమార్, గౌరవ్ మల్లేష్, తుమ్మలూరు అంజయ్య, గోల రాజు, వీరేష్, సంజీవ రెడ్డి, నగేష్, షణ్ముఖ్ కుమార్, విశాల్, శివరామకృష్ణ రెడ్డి, కార్తీక్ రెడ్డి, ఆనంద్ తదితరులు ఉన్నారు.




## చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య కృషికి ఫలితం

- 14వ వార్డులో నూతన ట్రాన్స్ఫారం ప్రారంభం
- విద్యుత్ సమస్యలకు శాశ్వత పరిష్కారం
- ప్రజల్లో ఆనందం వెల్లివిరిసింది
- మొయినాబాద్ మున్సిపల్ చైర్మన్ షాబాద్ సోనియా దర్శన్



**మొయినాబాద్, మార్చి 28 (ప్రజా జ్యోతి)**మొయినాబాద్ మున్సిపాలిటీలోని సురంగల్ 14వ వార్డులో ఎన్నో ఏళ్లుగా కొనసాగుతున్న విద్యుత్ సమస్యకు పరిష్కారం లభించింది. చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య కృషితో కొత్తగా 100 కెవీ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయడంతో స్థానిక ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.ఈ ప్రాంతంలో సుమారు 150 ఇళ్లకు పైగా నివాసాలు ఉండగా, ఇంతకాలం కేవలం 25 కెవీ ట్రాన్స్ఫార్మర్ మాత్రమే ఉండటం వల్ల తరచుగా విద్యుత్ అంతరాయాలు చోటుచేసుకుని ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సమస్యను గుర్తించిన 14వ వార్డు కౌన్సిలర్ కరుల శ్రీధర్ ఎమ్మెల్యేను కలిసి వివరణ ఇవ్వడంతో తక్షణ చర్యలు తీసుకుని నెల రోజులలోపే కొత్త ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేశారు.శనివారం సాయంత్రం నూతన ట్రాన్స్ఫార్మర్‌ను మొయినాబాద్ మున్సిపాలిటీ చైర్మన్ సోనియా దర్శన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ శ్రీధర్ మాట్లాడుతూ, ఎన్నో ఏళు ్లగా ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించిందని తెలిపారు. ఎమ్మెల్యే కాలె యాదయ్య స్పందనతో ప్రజల ఇబ్బందులు తొలగిపోయాయని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఈ బానోతు హోము, సీనియర్ లైన్మెన్ యాదయ్య, మాజీ వార్డు సభ్యులు ఎలుగుని అయ్యగౌడ్, భాస్కర్, అశోక్ గౌడ్, శ్రీకాంత్, విక్రమ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, రాఘవేందర్, నర్సింగరావు, బిక్షపతి, వెంకటేష్ యాదవ్, రమేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.ం

## కంటోన్మెంట్ విలీనంపై గజ్జల నాగేశ్ ఆగ్రహం

. మంత్రి వ్యాఖ్యలు ప్రజలకు అన్యాయం: గజ్జల నాగేశ్
. ఎమ్మెల్యే గణేష్ దీక్షపై బీఆర్ఎస్ సవాల్
. కంటోన్మెంట్ విలీనం అంశంపై రాజకీయ వేడి



**బోయిన్‌పల్లి, మార్చి 28. (ప్రజా జ్యోతి):** కంటోన్మెంట్ నియోజకవర్గాన్ని గ్రేటర్ హైదరాబాద్‌లో విలీనం చేయాల్సిన అవసరం ఉందని పేర్కొంటూనే, మల్కాజ్‌గిరి జోన్‌లో కలుపుతున్నట్లు అసెంబ్లీలో ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు చేసిన వ్యాఖ్యలు కంటోన్మెంట్ ప్రజలకు అన్యాయం చేసే విధంగా ఉన్నాయని బేవరేజెస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ గజ్జల నాగేశ్ తీవ్రంగా విమర్శించారు.కంటోన్మెంట్ ప్రాంతాల ప్రత్యేకత, ప్రజల ఆస్తిత్వాన్ని దెబ్బతీసేలా మంత్రి వ్యాఖ్యలు ఉన్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మంత్రి వ్యాఖ్యలకు స్థానిక కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ మద్దతుగా స్పందిస్తూ పాలాభిషేకాలు చేయడం బాధాకరమని గజ్జల నాగేశ్ అన్నారు.కంటోన్మెంట్ ప్రాంతాన్ని మున్సిపల్ పరిపాలనలో విలీనం చేయాలన్న డిమాండ్‌ను తమ బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలోనే మొదటగా వినిపించామని ఆయన గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే శ్రీ గణేష్ చేపట్టిన దీక్ష నిజాయితీతో కూడినదా కాదా స్పష్టత ఇవ్వాలని ప్రశ్నించారు.చిత్తశుద్ధి ఉంటే బీఆర్ఎస్ తరఫున నిజమైన అమరణ నిరాహార దీక్ష చేపడతామని, అందులో పాల్గొనడానికి ఎమ్మెల్యే శ్రీ గణేష్ ముందుకు రావాలని గజ్జల నాగేశ్ సవాల్ విసిరారు.ఈ సందర్భంగా నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో ఉద్యమకారులు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు. వార్డ్ 7కి చెందిన సత్యనారాయణ గౌడ్, వార్డ్ 8కి చెందిన జంగాల మురళి యాదవ్, వార్డ్ 3కి చెందిన అక్తర్, వార్డ్ 7కి చెందిన నిత్య, వార్డ్ 3కి చెందిన ఖానకయ్యతో పాటు పలువురు హాజరయ్యారు.

# కంటోన్మెంట్ విలీనంపై కాంగ్రెస్ సంబరాలు

. జిహెచ్ఎంసీ విలీన ప్రకటనకు హర్షం: జంపన ప్రతాప్
. ఎమ్మెల్యే గణేష్ దీక్షకు ఫలితం: కాంగ్రెస్ నేతలు
. న్యూ బోయినపల్లిలో అంబేద్కర్ విగ్రహానికి
పాలాభిషేకాలతో సంబరాలు







**బోయిన్‌పల్లి, మార్చి 28 (ప్రజా జ్యోతి):** కంటోన్మెంట్ సివిలియన్ ప్రాంతాలను జిహెచ్ఎంసీ పరిధిలో విలీనం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉన్నట్లు అసెంబ్లీ సాక్షిగా మంత్రి శ్రీధర్ బాబు ప్రకటించడం హర్షణీయమని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ తెలిపారు. కంటోన్మెంట్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మొదటి వార్డు అధ్యక్షుడు మారుతి గౌడ్ ఆధ్వర్యంలో న్యూ బోయినపల్లి అంబేద్కర్ చౌరస్తాలో శనివారం విలీనం ప్రకటన సందర్భంగా పార్టీ శ్రేణులు సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే శ్రీ గణేష్ చిత్రపటాలకు పాలాభిషేకం చేసి ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జంపన ప్రతాప్, భారత రాజ్యాంగ నిర్మాత డా. బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు సమర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ఎమ్మెల్యే శ్రీ గణేష్ చేపట్టిన నిరాహార దీక్షకు ఫలితం లభించిందని, రాష్ట్ర ప్రభుత్వం విలీనం అంశంపై ఆమోదం తెలిపిందని పేర్కొన్నారు. ఇకపై కేంద్ర ప్రభుత్వం కూడా ఈ విషయంపై తక్షణమే నిర్ణయం తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ముప్పిడి మధుకర్, సదానంద్, నారాయణ రాజు, హరికృష్ణ, బలవంత్ రెడ్డి, కృష్ణ, శరత్, తరుణ్, గోమతి, వందన, మాధవి, వరప్రసాద్, మహేష్, అభిషేక్, మౌలా తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా సత్యనారాయణ స్వామి వ్రతాలు

- ఆధ్యాత్మిక శోభతో వెలిగిన లక్ష్మాపూర్ శ్రీరాముల గుట్ట



**శామీర్ పేట్, మార్చి 28,(ప్రజాజ్యోతి)** లక్ష్మాపూర్ లోని శ్రీరాములగుట్ట ఆధ్యాత్మిక శోభతో వెలిగిపోయింది. శుభప్రదమైన భక్తులు అధిక సంఖ్యలో హాజరై సామూహిక శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. మేడ్చల్ జిల్లా మూడుచింతలపల్లి మున్సిపాలిటీ లక్ష్మాపూర్ పరిధిలోని శ్రీరాములగుట్ట బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతములు, మహా పూర్ణాహుతి, కుంభాభిషేకం కార్యక్రమాలు వేద పండితులు నాగరాజు, సందీప్ శర్మ, ఆదిత్య శర్మ ల మంత్రోచ్చారణల మధ్య ఘనంగా నిర్వహించారు. భక్తులు తమ ఇళ్ల నుండి పూజా ద్రవ్యాలను తెచ్చుకొని, అత్యంత భక్తిశ్రద్ధలతో వ్రతాన్ని ఆచరించారు. ఈ సామూహిక వ్రతంలో దంపతులు తమ కుటుంబ సభ్యులతో సహా వేదికపై ఆసీనులై, పవిత్రమైన పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం లగిశెట్టి మాధవి రాంప్రసాద్ దంపతుల సహకారంతో అన్నప్రసాద వితరణ చేశారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్లు కటికెల శ్రీవాణి వైద్యనాథ్, చిన్నలచ్చ సరిత శ్రీనివాస్ గౌడ్, దేవస్థానం కమిటీ చైర్మన్ చిత్తయ్య గౌడ్, వైస్ చైర్మన్ మాడబోయిన సత్యనారాయణ,ప్రధాన కార్యదర్శి సింగం పవన్ కుమార్, సంయుక్త కార్యదర్శి తోట పరమేష్, మాజీ సర్పంచ్ కటికెల శ్యామల, నాయకులు బండి జగన్నాథం, బందెల ప్రభాకర్, చాడ శావుకారి, గౌటే శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# కాప్రాలో శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహణ..

**కాప్రా, మార్చి 28 (ప్రజా జ్యోతి)** కాప్రాలోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ ఆలయంలో శ్రీరామనవమి సందర్భంగా నిర్వహించిన శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా జరిగింది. ఆలయ అభివృద్ధి ధర్మకర్తల మండలి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకకు ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ శ్రీ మందుముల పరమేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ శ్రీ పొట్టు బాబురావు, ధర్మకర్తలు పడమటి మల్లారెడ్డి, ఓర్ల శ్రీధర్ రెడ్డి, పబ్బతి నరేందర్ గౌడ్, ఉప్పల వినోద్ కుమార్, జి. సత్యనారాయణలు మాట్లాడుతూ, ప్రతి ఏడాది శ్రీరామనవమిని ఇలాగే ఘనంగా నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. కాప్రా పరిసర ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని శ్రీ సీతారాముల కల్యాణాన్ని కన్నుల పండుగలా వీక్షించారు. అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క ంషాయిగూడ సర్కిల్ ఇన్స్పెక్టర్ భాస్కర్ రెడ్డి, ఎస్సై శ్రీ వెంకన్న, ఆలయ ఈఓ కృష్ణమాచార్యులు, మాజీ కార్పొరేటర్లు, ధన్ పాల్ రెడ్డి, పావని మణిపాల్ రెడ్డి, కాప్రా డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు, కొబ్బనూరి నాగశేషు, మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ విఠల్ నాయక్, ూవీజ డైరెక్టర్ పూర్ణ యాదవ్, మా జీ డైరెక్టర్ కొబ్బనూరి నాగరాజు, మాజీ కౌన్సిలర్ రాజేందర్, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు కొత్త అంజిరెడ్డి, లోక్ సత్తా నాయకులు బి. శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. సాయంత్రం సీతారాముల ఊరేగింపు సేవ భక్తుల మధ్య వైభవంగా జరిగింది.



## బైరమల్ గూడ గండమ్మ దేవాలయం వద్ద సీసీ రోడ్డు నిర్మాణానికి రూ. 39 లక్షలు మంజూరు

### ఎంఎంసీ అధికారులతో మాట్లాడి నిధులు మంజూరు చేయించిన మధుయాష్కి గౌడ్



**ఎల్బీనగర్ (ప్రజా జ్యోతి) ప్రతినిధి:** కర్మన్ ఘాట్ డివిజన్ బైరమల్ గూడ లోని గండమ్మ దేవాలయం వద్ద సీసీ రోడ్డు పనలకు టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ నిధులు మంజూరు చేయించారు. గతంలో గండమ్మ దేవాలయం వద్ద వర్షాకాలంలో వరద నీరు నిలుస్తూ స్థానికులకు తీవ్ర ఇబ్బందికరంగా ఉండేది. స్థానికులు మధు యాష్కి గారిని సంప్రదించడంతో రూ. 42 లక్షల నిధులు మంజూరు చేయించి వరద నీటి పైపులైన్లను నిర్మిం చి సమస్యను తీర్చడం జరిగింది. క్రమంలో పైపులైన్ల పనుల వల్ల రోడ్డు దెబ్బతిని గుంతల మయంగా మారింది. ఈ క్రమంలో నూతనంగా రోడ్డు నిర్మించి తమ సమస్య తీర్చాలని కాలనీ స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్యారగోని ప్రవీణ్ గౌడ్ ఆధ్వర్యంలో స్థానిక ప్రజలు మధుయాష్కి గారిని కోరారు. ఈ క్రమంలో స్పం దించిన ఆయన మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ అధికారులతో మాట్లాడి నూతనంగా రోడ్డు నిర్మించాలని సూచించడం జరిగింది. దీంతో నూతనంగా సీసీ రోడ్డు నిర్మాణానికి రూ. 39 లక్షల నిధులను ఎంఎంసీ అధికారులు మంజూరు చేశారు.

## ఉప్పల్ ల్ మినీ శిల్పారామంలో సాంస్కృతిక కార్యక్రమాలు



**ఉప్పల్ మార్చ్ 28 మన ప్రజాజ్యోతి** ఉప్పల్ మినీ శిల్పారామం లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం విజయవాడ నుండి విచ్చేసిన కూచిపూడి నాట్య గురువు గోనుగుంట శైల శ్రీ శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శన ఆద్యంతం అలరించింది. వినాయక కౌతం, బ్రహ్మాంజలి, కులుకాగా నడవరో, బ్రోచేవారుఎవరురా, నీలమేఘ శరీర, తీరు తీరు జవరాల, నారాయణతే నమో నమో, కంజదళయాదాక్షి, క్షీర సాగర శయన, బృందావన నిలయే, కృష్ణ శబ్దం మొదలైన అంశాలను సత్యనందిని, లావణ్య, కళ్యాణి, చంద్రవర్షిణి, ఆరోహి, కృతిక, శైలజ, రితిక, రమ్య సాహితి, అవికా,ఖ్యాతిక, భావన మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

## వీర హనుమాన్ విజయోత్సవ శోభాయాత్రకు ముఖ్యఅతిథిగా హాజరవ్వాలని కూన శ్రీనివాస్ గౌడ్ కి ఆహ్వాన పత్రిక అందజేసిన కమిటీ సభ్యులు



**కుత్బుల్లాపూర్ మార్చ్ 28(ప్రజా జ్యోతి )** కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలోని జీడిమెట్ల విలేజ్ లో గల శ్రీ పాత ఆంజనేయ స్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వచ్చే నెల ఏప్రిల్ రెండో తేదీ నాడు సాయంత్రం నిర్వహించే శ్రీ వీర హనుమాన్ విజయోత్సవ శోభాయాత్ర కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రావాలని షాపూర్ నగర్ లోని నివాసంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కూన శ్రీనివాస్ గౌడ్ ఆహ్వానించి కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించి ఆహ్వాన పత్రికను అందజేశారు...ఈ కార్యక్రమం కమిటీ సభ్యులు శేఖర్, కళ్యాణ్, సాయి, సందీప్, జంగారెడ్డి మరియు సీనియర్ కాంగ్రెస్ నాయకులు బాలప్ప పాల్గొన్నారు...

## శ్రీరామనవమి సందర్భంగా కాలనీలలో భక్తులతో కలిసి ఉత్సవాల్లో పాల్గొన్న నాయకులు



**కుత్బుల్లాపూర్ మార్చ్ 28(ప్రజా జ్యోతి )** శ్రీరామనవమి సందర్భంగా వివిధ కాలనీ, బస్తీలలో నిర్వహించిన శ్రీరామనవమి ఉత్సవాలలో పాల్గొని, అక్కడికి విచ్చేసిన భక్తులకు అభినందనలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేగల సతీష్ బాబు , రమేష్ బాబు, కృష్ణ రెడ్డి, సత్యనారాయణ, గడిల సాయి కుమార్, గురు ప్రసాద్ రావు, నరసింహ రెడ్డి తదితరులు పాల్గొన్నారుఈ సందర్భంగా లెనిన్ నగర్, ఉషోదయ కాలనీ ఫేజ్ వన్-శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం, ఉషోదయ కాలనీ ఫేజ్ టూ, పీఎం రెడ్డి నగర్ , శ్రీనివాస్ నగర్, చంద్రగిరి నగర్ వంటి ప్రాంతాలను సందర్శించడం జరిగింది.

## జడ్.పి.హెచ్.ఎస్ స్కూల్ కు స్థలం ఏర్పాటు చేయాలని కలెక్టర్ వినతి



**కుత్బుల్లాపూర్ మార్చ్ 28(ప్రజా జ్యోతి )** ఇటీవల బౌరంపేట్ లో జడ్పీహెచ్ఎస్ స్కూల్ కు స్థలం ఏర్పాటు చేయాలని మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ, శంభీపూర్ రాజు బౌరంపేట్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు కోరారు. వెంట నే ఎమ్మెల్సీ స్పందించి మేడ్చల్ జిల్లా కలెక్టర్ ప్రభుత్వ భూమిలో స్థలం ఏర్పాట ుకు సహకరించాలని కోరుతున్న సిఫాసు లేఖను మేడ్చల్ జిల్లా కలెక్టర్ మర్యాద పూర్వకంగా కలిసి అందజేసిన బౌరంపేట్ ప్యాక్స్ చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి, సీని యర్ నాయకులు ఎస్వి సురేందర్ రెడ్డి, సరుగారి ధర్మారెడ్డి, పల్పనూరి విష్ణువర్ధన్ రెడ్డి . ఈ సందర్భంగా కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ సమస్యను పరిష్కరిస్తారని హామీ ఇచ్చారు.

## రెండు రోజుల్లో డయాలసిస్ సేవలు ప్రారంభం

**- విద్యుత్ సమస్య పరిష్కారానికి రూ.50 వేలు అందజేసిన చైర్పర్సన్**

**- రోగులకు అండగా ఉంటానన్న దేవర సమత వెంకట్ రెడ్డి**



**చేవెళ్ల మార్చి 28(ప్రజా జ్యోతి):** చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రిలో నిలిచిపోయిన డయాలసిస్ సేవలను రెండు రోజుల్లో పునరుద్ధరించాలని మున్సిపల్ చైర్పర్సన్ దేవర సమత వెంకట్ రెడ్డి ఆదేశించారు. ఆసుపత్రిని సందర్శించిన ఆమె రోగుల సమస్యలను తెలుసుకున్నారు. సేవలు నిలిచిపోవడంతో రోగులను పటాన్‌చెరు, శంషాబాద్, వికారాబాద్ కేంద్రాలకు తరలించడంతో ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. ఆర్ఎఫ్టీ పరీక్షలు లేక ప్రైవేట్ కేంద్రాలకు వెళ్లాల్సి వస్తోందని వాపోయారు. విద్యుత్ కేబుల్ దెబ్బతినడం వల్ల సమస్య ఏర్పడినట్లు అధికారులు తెలిపారు. వెంటనే స్పందించిన చైర్పర్సన్ సమస్య పరిష్కారానికి రూ.50 వేల నగదును అందజేసి, రెండు రోజుల్లో సేవలు ప్రారంభించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సీఐ భూపాల్ శ్రీధర్, ఎస్సైలు శిరీష, తేజశ్రీ, బీజేపీ జిల్లా కార్యదర్శి కృష్ణాగౌడ్, కందాడ మాజీ సర్పంచ్ సాయిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఆర్టీసీ యూనియన్ గుర్తింపు ఎన్నికలు జరపాలి టిఆర్ఎస్ ప్రభుత్వంలో దగాపడ్డ ఆర్టీసీని పరిరక్షరించాలని కాంగ్రెస్ నాయకులు ఐ ఎన్ టి యు సి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గూడ ఐలయ్య గౌడ్ ప్రభుత్వానికి డిమాండ్

**కుత్బుల్లాపూర్ మార్చ్ 28(ప్రజా జ్యోతి )** జగదీర్ గుట్ట రోడా మేస్త్రి నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ మాజీ కౌన్సిలర్ గూడ వరమ్మ కార్యాలయంలో ఐ ఎన్ టి యు సి కార్మికుల సమావేశం ఆర్టీసీ రిటైర్మెంట్ కార్మిక నాయకుడు ఎంఏ హమీద్ అధ్యక్షతన సమావేశం జరిగింది ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు ఐ ఎన్ టి యు సి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గూడ ఐలయ్య గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో సకల జనుల సమ్మెలో ఆంధ్ర పాలకులను ప్రభుత్వాన్ని ధిక్కరించి తెలంగాణ సాధనలో ప్రధాన పాత్ర పోషించి తెలంగాణ సాధించి పెట్టిన ఆర్టీసీ కార్మికుల సేవలు మరిచి తెలంగాణ ఉద్యమ ద్రోహులతో గత పది సంవత్సరాలు కెసిఆర్ నిరంకుశత్వం పాలన కొనసాగిస్తూ ఉద్యమకారులను అణిచివేస్తూ తెలంగాణ ఆర్టీసీ జిహెచ్ఎంసి కార్మికుల సమ్మెను నిరంకుషత్వంగా ఉక్కు పాదం మోపి అనిచి వేసిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు తెలంగాణ ప్రజలు కార్మికులు తగిన బుద్ధి చెప్పి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వాన కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన ఇందిరమ్మ రాజ్యం ఏర్పడిందని ప్రజా ప్రభుత్వం ప్రజాపాలనలో ప్రజలందరి న్యాయం చేకూర్చడానికి కంకణం కట్టుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే గౌరవ హైకోర్టు ఆదేశాలను ఆర్టీసీల అమలు చేసి కార్మిక యూనియన్ ఎన్నికలు ఏర్పాటు చేయాలని ఆర్టీసీ కార్మికుల వేతన ఆర్థిక లావాదేవీల డిమాండ్లను వెంటనే అమలుచేసి ఇందిరమ్మ రాజ్యం ప్రజా పాలన కొనసాగించాలని కార్మికులు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ గూడ వరమ్మ ఐఎన్టియుసి



(ఆర్) జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ భూదాల అమర్ బాబు అడ్వైజర్ కూకట్పల్లి కాంటెస్ట్ ఎమ్మెల్యే సంజీవరావు రిటైర్మెంట్ ఆర్టీసీ కార్మికులు సుధాకర్ ఆర్టీసీ కార్మికులు మహిళలు తదితరులు పాల్గొన్నారు తెలంగాణ ఆర్టీసీ కార్మికుల సమస్యల పై ఐ ఎన్ టి యు సి జాతీయ అధ్యక్షులు అంబటి కృష్ణమూర్తి తెలంగాణ రాష్ట్ర అధ్య క్షులు గుంజ శ్రీనివాస్ జాతీయ కార్యదర్శి డాక్టర్ బూదాల అమర్ బాబు ఆర్టీసీ జేఏ సీ ఉద్యమకారుడు రాజ రెడ్డి ఆధ్వర్యంలో కార్మిక బృందం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కలిసి హైకోర్టు ఆర్డర్ను అమలు చేయాలని ఆర్టీసీ కార్మికుల యూని యన్ గుర్తింపు ఎన్నికలు ఆర్టీసీ రాష్ట్ర ప్రభుత్వంలో విలీనం కార్మికుల సమస్యలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కలిసి చర్చిస్తామని తీర్మానం చేశారు

# పెంచిన ఎల్పిజి గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలి

**- ప్రజలపై భారం మోపవద్దు పాలమాకుల జంగయ్య సిపిఐ జాతీయ సమితి సభ్యులు**



**శేరిలింగంపల్లి,మార్చి 28 (ప్రజాజ్యోతి):** ప్రస్తుతం దేశవ్యాప్తంగా ఎల్పిజి గ్యాస్,పెట్రోల్, డీజిల్ ధరలు పెరగడం వల్ల సాధారణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వంట గ్యాస్ ధరలు అమాంతం పెరగడంతో పేద, మధ్యతరగతి కుటుంబాలు జీవన భారం మోయలేని పరిస్థితి ఏర్పడింది. ఇదే విధంగా పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదల కారణంగా రవాణా ఖర్చులు పెరిగి,నిత్యావసర వస్తువుల ధరలు కూడా పెరుగుతున్నాయి. ప్రభుత్వం వెంటనే స్పందించి పెంచిన ఎల్పిజి గ్యాస్ ధరలను తగ్గించాలి. ప్రజలకు అందుబాటులో గ్యాస్ సరఫరా నిరంతరం ఉండేలా చర్యలు తీసుకోవాలి. అలాగే పెట్రోల్, డీజిల్ ధరలను నియంత్రించి, ప్రజలపై పడుతున్న ఆర్థిక భారం తగ్గించాలి. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారు. ప్రభుత్వాలు కార్పొరేట్ కంపెనీలకు అనుకూలంగా కాకుండా సామాన్య ప్రజల పక్షాన నిలబడాలి. ధరల నియంత్రణకు తక్షణ చర్యలు తీసుకోకపోతే ప్రజల్లో ఆగ్రహం పెరుగుతుంది. అందువల్ల ప్రభుత్వం తక్షణమే..

- ఎల్పిజి గ్యాస్ ధరలను తగ్గించాలి
- గ్యాస్ సరఫరాను సక్రమంగా నిర్వహించాలి
- పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించి ప్రజలకు ఉపశమనం కల్పించాలి. లేకపోతే ప్రజా ఉద్యమాలు తీవ్రరూపం దాల్చే అవకాశముందని హెచ్చరిస్తున్నాము.. శనివారం సిపిఐ కార్యాలయం శేరిలింగంపల్లి నియోజకవర్గ సమితి. కౌన్సిల్ కార్యవర్గ సమావేశం. కే.వెంకటస్వామి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పానుగంటి పర్వతాలు. టి రామకృష్ణ సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు. కే చందు యాదవ్ సిపిఐ పార్టీ శేరిలింగంపల్లి నియోజకవర్గం కార్యదర్శి. కున.సుధాకర్ ఎస్ కొండలయ్య జెట్టి శ్రీనివాస్. ఎం వెంకటేష్.బి నారాయణ. తుపాకుల రాములు. కే శివకుమార్. ధర్మ తేజ నితీష్. అశోక్ కే కాశీ, తదితరులు పాల్గొన్నారు.

# దళితులపై దాడులు చేస్తే సహించం

**- పద్మశ్రీ మందకృష్ణ మాదిగ హెచ్చరిక**

**- దాడి అంటే రాజ్యాంగంపై దాడే**

**- నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలి**

**- షాబాద్‌లో దళితుల ఆత్మగౌరవ ర్యాలీకి పిలుపు**



**చేవెళ్ల మార్చి 28(ప్రజా జ్యోతి):**షాబాద్‌లో దళిత జర్నలిస్టులపై జరుగుతున్న వరుస దాడులపై పద్మశ్రీ గ్రహీత డాక్టర్ మందకృష్ణ మాదిగ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దళితులపై దాడులు ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని స్పష్టం చేశారు. “దళితులపై దాడి అంటే అది రాజ్యాంగంపై దాడే” అని ఘాటుగా వ్యాఖ్యానించారు. మాదిగ జర్నలిస్టుల ఫోరం (ఎంజేఎఫ్) నియోజకవర్గ కన్వీనర్ మహేష్ ఆశిగారి మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు శంకర్ రావు మాదిగ, జిల్లా ఉపాధ్యక్షుడు కాడిగళ్ల ప్రవీణ్ మాదిగ, జర్నలిస్టు శేఖర్ శివగళ్ల మాదిగల ఆధ్వర్యంలో శనివారం నగరంలో ఆయన నివాసంలో మందకృష్ణ మాదిగను కలిశారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గం షాబాద్ మండలంలో దళిత జర్నలిస్టులపై జరుగుతున్న దాడుల వివరాలను ఆయనకు తెలియజేశారు. ఈ సందర్భంగా స్పందించిన మందకృష్ణ మాదిగ... షాబాద్‌లో జరిగిన దాడిని తీవ్రంగా ఖండించారు. నిందితులపై ప్రభుత్వం వెంటనే కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికీ దాడి చేసిన వారిని రిమాండ్‌కు పంపకపోవడం దళిత సమాజాన్ని అవమానించడమేనని మండిపడ్డారు. ఎంజేఎఫ్ ఆధ్వర్యంలో త్వరలో షాబాద్‌లో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ స్ఫూర్తితో దళితుల ఆత్మగౌరవ ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు. దళితులు పెద్ద ఎత్తున పాల్గొని తమ హక్కుల సాధన కోసం పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్ర మంలో తాళ్లపల్లి మల్లేష్ మాదిగ, అడ్వకేట్ ప్రభాకర్, బీజేపీ యువ నాయకుడు విక్ర మ్ రెడ్డి, ఎంజేఎఫ్ శంకర్‌పల్లి మండల కన్వీనర్ సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.



# కుషాయిగూడలో జాతీయ లోక్ అదాలత్ విజయవంతం

## - 81,078 కేసుల పరిష్కారం, రూ.34.54 లక్షల పరిహారం





**కుషాయిగూడ, మార్చి 28 (ప్రజా జ్యోతి)** జాతీయ న్యాయ సేవాధికార సంస్థ, న్యూ ఢిల్లీ మరియు తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, మల్కాజిగిరి ఆధ్వర్యంలో కుషాయిగూడ జిల్లా కోర్టు ఆవరణలో శనివారం జాతీయ లోక్ అదాలత్ ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ వి. బాల భాస్కర్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి సత్తు రవీందర్ మాట్లాడుతూ, లోక్ అదాలత్ ద్వారా రాజీ పడదగిన కేసులను సులభంగా, వేగంగా పరిష్కరించుకునే అవకాశం ఉందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన 25 బెంచ్‌లలో మొత్తం 81,078 కేసులు పరిష్కరించబడ్డాయి. ఇందులో 39 సివిల్ కేసులు, 81,007 క్రిమినల్ కేసులు ఉండగా, అదనంగా బ్యాంకులు, బిఎస్ఎన్ఎల్‌కు సంబంధించిన 32 ప్రీ–లిటిగేషన్ కేసులు కూడా పరిష్కారం పొందాయి. ఈ లోక్ అదాలత్ ద్వారా మొత్తం రూ. 34,54,988 పరిహారం చెల్లించబడినట్లు అధికారులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి బి. తిరుపతి, ఇతర న్యాయమూర్తులు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రత్నయ్య, న్యాయవాదులు, పోలీసు సిబ్బంది, బ్యాంకులు, బిఎస్ఎన్ఎల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఫార్మా సిటీ జిఓని తక్షణమే రద్దు చెయ్యాలి

### - రైతుల భూములని ఆన్లైన్లో నమోదు చేయాలి
### - రైతుల దీక్షలకు మద్దతిచ్చిన రైతు సంఘం నాయకులు



**యాచారం, మార్చి 28 (ప్రజాజ్యోతి):** మర్లకుంట తండాలో గిరిజన రైతుల నిరవధిక దీక్షలకు తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి పశ్య పద్మ, జిల్లా అధ్యక్షులు మాధవరెడ్డి మద్దతు ఇచ్చి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. 44 కిలోమీటర్ల గ్రీన్ ఫీల్డ్ రహదారి, ఫ్యూచర్ సిటీ నిర్మాణం కోసం భూ సేకరణ కు వ్యతిరేకంగా 12 రోజుల నుంచి గిరిజన రైతుల నిరవధిక దీక్షలు కొనసాగుతున్న అన్నారు. ఫార్మా సిటీ జిఓని రద్దు చేయాలని రైతుల భూములని ఆన్లైన్లో నమోదు చేయాలని చెప్పారు. ఫార్మసిటీని రద్దు చేసామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఇందుకు సంబంధించిన జీవోను రద్దు చేయలేదన్నారు. ఫార్మాసిటీ కోసం చేసిన భూసేకరణ చెల్లదని రాష్ట్ర హైకోర్టు తీర్పు, మధ్యంతర తీర్పు చెప్పిన తర్వాత కూడా రైతుల భూములను ఆన్లైన్ రికార్డులో ఎక్కించకుండా రైతుల పేర్లను అసైన్డ్ భూముల రికార్డుల్లోనుంచి తీసివేసి టీజీఐఐసిలో చేర్చాలని చెప్పారు. రైతుల పట్టా భూములను ఆన్లైన్లో ఎక్కించాలని నిషేధ భూముల జాబితా నుండి తొలగించి వారికి, పంట రుణాలు, ప్రభుత్వం ఇచ్చే సంక్షేమ పథకాలు రైతు భరోసా, రైతు బీమా, యూరియా పొందటానికి, పండిన పంటను మద్దతు ధరలకు అమ్ముకోవటానికి, అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. ఫార్మాసిటీ ఏర్పాటు కు ఉన్న పర్యావరణ అనుమతిని రద్దు చేయలేదన్నారు. ఫ్యూచర్ సిటీ కోసం భూసేకరణ నిరుపివేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పలువురు రైతులు ఉన్నారు.

# ఘనంగా నరేష్ ముదిరాజ్ జన్మదిన వేడుకలు

### - శుభాకాంక్షలు తెలియజేసిన వెంకటేశ్వర నగర్ డివిజన్ నాయకులు



**కూకట్ పల్లి, మార్చి 28 (ప్రజా జ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గం, వెంకటేశ్వర నగర్ డివిజన్ పరిధిలోని ఆస్బెస్టాస్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు నరేష్ ముదిరాజ్ జన్మదిన వేడుకలు వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయం వద్ద ఘనంగా నిర్వహించారు. పుట్టినరోజు సందర్భంగా చెవిటి వాళ్లకు చెవుల మిషిన్, హ్యాండీ క్యాప్ వారికి హ్యాండ్ స్టిక్స్, కాళ్లు లేని వారికి వీల్ చైర్స్, అందజేయడం జరిగింది. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని కూడా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి వెంకటేశ్వర నగర్ డివిజన్ పరిధిలోని పలు వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పాపి రెడ్డి నగర్ అధ్యక్షులు ఊట్ల చంద్ర రెడ్డి, ప్రగతి నగర్ 1 అధ్యక్షులు మాచర్ల విష్ణు, వెంకటేశ్వర నగర్ అధ్యక్షులు డాన్ వెంకట్, డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మందుల శివకుమార్, బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు లక్ష్మీనారాయణ ముఖ్య అతిథులుగా హాజరై వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నరేష్ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆయురారోగ్యాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త పొన్నాల నాగరాజు, శ్రీనివాస్ రెడ్డి, సంపత్, నాగేందర్, పోశెట్టి, వంశీ, దీపక్, ఇమ్రాన్, రఫీక్, మహమూద్, పుష్ప, శివ గౌడ్, సుబ్బరాజు, గణేష్, రణధీర్ రెడ్డి, నరసింహ, విజయ్, కనకా రెడ్డి పలు బస్తీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రేపు తాడుబండ్ వీరాంజనేయస్వామి ఆలయం హుండీ లెక్కింపు

**బోయినపల్లి, మార్చి 28 (ప్రజా జ్యోతి):** సికింద్రాబాద్ తాడుబండ్‌లోని శ్రీ వీరాంజనేయస్వామి ఆలయంలో రేపు హుండీ ఆదాయం లెక్కింపు నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి నరేందర్ తెలిపారు. సోమవారం ఉదయం 10 గంటలకు సీసీ కెమెరాలు మరియు పోలీసుల నిఘా మధ్య దేవాదాయ శాఖ అధికారులు, ఆలయ సిబ్బంది, భక్తుల సమక్షంలో హుండీ లెక్కింపు కార్యక్రమం జరుగనుంది. భక్తులు తమ విరాళాలను ఆలయ కార్యాలయంలో నేరుగా అందజేసి అధికారిక రశీదును పొందాలని న ా చి ం చా ం . వదంతులను నమ్మవద్దని ఈ సందర్భంగా ఈఓ స్పష్టం చేశారు.



# వైభవంగా పోచమ్మతల్లి దేవాలయ 12వ వార్షికోత్సవం

### - అతిథిగా ఆకారపు అరుణ్ పటేల్



**ఉప్పల్ మార్చ్ 28 ప్రజా జ్యోతి** ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని వెంకట్ రెడ్డి నగర్ డివిజన్, రాంరెడ్డి నగర్ కాలనీలో వెలసిన శ్రీ పోచమ్మ తల్లి దేవాలయ 12వ వార్షికోత్సవ వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించబడ్డాయి. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వెంకట్ రెడ్డి నగర్ డివిజన్ ఆకారపు అరుణ్ పటేల్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా అరుణ్ పటేల్ ఆలయంలో అమ్మవారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాలనీ వాసులందరికీ అమ్మవారి ఆశీస్సులు ఉండాలని, అందరూ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని వారు ఈ సందర్భంగా ప్రార్థించారు ఆలయ కమిటీ సభ్యులు అరుణ్ పటేల్ ను ఘనంగా సత్కరించి, తీర్థప్రసాదాలను అందజేశారు. ఇటువంటి వార్షికోత్సవాలు భక్తిని పెంపొందించడమే కాకుండా, కాలనీ ప్రజల మధ్య ఐక్యతను, సోదరభావాన్ని పెంపొందిస్తాయని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ రిపోర్టర్ సంతోష్ రాజ్ హరినేత్రం లింగమూర్తి చందర్ రాయుడు రమేష్ వెంకటేష్ చేవెళ్ల మల్లయ్య టిల్లు గౌడ్కె సత్తయ్య సిద్దు రాజు భాను సురేష్ సిద్ధూ భాస్కర్ అశోక్ చోట రాజేష్ రవీందర్ నాని సాయి మిట్టు చిరు సునీత సుజాత ప్రభావతి కాలనీ ప్రముఖులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు

# ఘనంగా గొట్టిముక్కల దేశాలు జన్మదిన వేడుకలు

### శుభాకాంక్షలు తెలిపిన జనంపల్లి పురేందర్ రెడ్డి



**కూకట్ పల్లి, మార్చి 28 (ప్రజా జ్యోతి) :** గొట్టుముక్కల దేశాలు జన్మదిన వేడుకలు వివేకానంద నగర్ డివిజన్ శేషాద్రి నగర్ లో గల ఆయన నివాసంలో జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా జరిగింది. ఈ జన్మదిన వేడుకలకు రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురంధర్ రెడ్డి హాజరై ఆయనకు కేక్ కట్ చేయించి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జనంపల్లి పురేందర్ రెడ్డి మాట్లాడుతూ అష్ట ఐశ్వర్యాలతో ఆరోగ్యంతో ఎల్లప్పుడూ 100 సంవత్సరాలు జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆ భగవంతుని మనస్ఫూర్తిగా కోరుచున్నానని అన్నారు. రాజకీయంగా ఉన్నత పదవులు ఉన్నత శిఖరాలు చేరుకోవాలని మనసు పూర్తిగా కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీధర్, సూర్యనారాయణ, అఖిల్, శ్రీనివాస్, నరసింహారావు తదితరులు పాల్గొని దేశాలు కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## ధ్వజస్తంభం పైనుంచి కిందపడి పీఠం కలశంలు భిన్నం





**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) మార్చ్ 28:** వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్ర పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో గత ఏడు సంవత్సరాల క్రితం ధ్వజస్తంభం ప్రతిష్టాపించగా శ్రీరాముల వారి కళ్యాణం జరిగిన తర్వాత తెల్లవారుజామునధ్వజస్తంభం పైన ఉన్నటువంటి పీఠం,కలశంలు పైనుంచి కింద పడి భిన్నమైపోవడంతో గ్రామస్తులు ప్రజలు ఉన్నసమయంలో పడి ఉంటే పెద్ద ప్రమాదమే జరిగేదని ఇలా జరగడానికి గాలితోన కోతుల నుంచి అనే కొన్ని అనుమానాలతో గ్రామస్తులు.

# అంగరంగ వైభవంగా శ్రీ సీతారాముల పట్టాభిషేకం

## ముఖ్య అతిథిగా పాల్గొన్న టిపిసిసి ఉపాధ్యక్షుడు బండి రమేష్



**కూకట్ పల్లి, మార్చి 28 (ప్రజా జ్యోతి) :** శ్రీరాములవారి కళ్యాణానంతరం శనివారం స్వామివారి పట్టాభిషేక కార్యక్రమశీ అత్యంత వైభవోపేతంగా జరిగింది. కూకట్ పల్లి రామాలయంలోనూ, దీప్తి శ్రీ నగర్ లోని ఆలయంలో శ్రీ రాములవారి పట్టాభిషేకాన్ని భక్తజన సందోహం మధ్య వేద పండితులు అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ స్థానిక నాయకులతో కలిసి ముఖ్యఅతిథిగా హాజరై పట్టాభిషేక కార్యక్రమాన్ని తిలకించి, స్వామివారి అనుగ్రహాన్ని పొందారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ శ్రీరామచంద్రుని ఆశీస్సులతో తెలుగు రాష్ట్రాల ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో నాయకులు గొట్టుముక్కల వెంకటేశ్వరరావు, కొప్పిశెట్టిదినేష్ కుమార్, రంగమోహన్, వాసు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామనవమి సందర్భంగా జరిగిన ఉత్సవాలలో పాల్గొన్న పరమేశ్వర్ రెడ్డి



**ఉప్పల్ మార్చ్ 28 ప్రజా జ్యోతి** ఉప్పల్ నియోజకవర్గంలోనిరామంతాపూర్ లక్ష్మీనారాయణ కాలనీ లో శ్రీ అభయ ఆంజనేయ స్వామి ఆలయంలో జరిగిన శ్రీరామనవమి సందర్భంగా నిర్వహించిన సీతారాముల కళ్యాణం మరియు శ్రీరాముని ఉత్సవాలలో ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు ఈరోజు ముఖ్యఅతిథిగా ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి హాజరై ఆ సీతారాముల కళ్యాణం తిలకించి స్వామివారిని దర్శించుకున్నారు ఈ సందర్భంగా వారు భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ ధర్మాన్ని కాపాడేందుకు జీవితాన్ని త్యాగం చేసిన మహోన్నత ప్రజా పాలకుడు శ్రీరాముడని అదేవిధంగా ఉప్పల్ నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారుమరొకసారి ఉప్పల్ నియోజకవర్గ ప్రజలందరికీ శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం ఆలయ అర్చకులు ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించి ఆ స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారుఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# లోక్ అదాలత్ విజయవంతంగా నిర్వహణ




**వికారాబాద్ ప్రతినిధి,మార్చి 28(ప్రజా జ్యోతి):** వికారాబాద్ జిల్లా కోర్టు సముదాయంలో జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో నేషనల్ లోక్ అదాలత్ కార్యక్రమం శనివారం ఘనంగా జరిగింది. జిల్లా ప్రిన్సిపల్ అండ్ సెషన్ జడ్జ్ చంద్ర కిషోర్ ముఖ్య అతిథిగా, జిల్లా ఎస్పీ స్నేహా మెహ్రా గౌరవ అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జడ్జ్ మాట్లాడుతూ, లోక్ అదాలత్ ద్వారా కేసులను వేగంగా, సౌహార్దపూర్వకంగా పరిష్కరించుకోవచ్చని, పెండింగ్ కేసుల తగ్గింపులో ఇది కీలకమని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఎస్పీ స్నేహా మెహ్రా మాట్లాడుతూ, పోలీస్ శాఖ న్యాయవ్యవస్థకు ఎల్లప్పుడూ సహకరిస్తుందని, లోక్ అదాలత్ ద్వారా క్రిమినల్ రాజీ కేసులు, రోడ్డు ప్రమాద భీమా కేసులు, సివిల్ వివాదాలు త్వరగా పరిష్కారం అవుతాయని చెప్పారు. ప్రజలు చట్టపరమైన సమస్యల పరిష్కారానికి ముందుకు రావాలని కోరారు. అనంతరం మెడియేషన్ పై అవగాహన కోసం లఘు చిత్రాన్ని ప్రదర్శించారు. కార్యక్రమంలో న్యాయమూర్తులు, పోలీస్ అధికారులు, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

# సంప్రదాయ ఆధునిక వస్త్రాల కలయికతో దివాని స్టోర్ ప్రారంభం





**శేరిలింగంపల్లి,మార్చి 28 (ప్రజాజ్యోతి):** భారతీయ సంప్రదాయ వస్త్రాలకు అంతర్జాతీయ గుర్తింపు తెచ్చిన దివాని తన మొట్టమొదటి స్టోర్‌ను హైదరాబాద్‌లోని బంజారా హిల్స్‌లో నటి నమ్రతా శిరోద్కర్ బాబు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నటి,నిర్మాత శ్రీదేవి చౌదరి,కంటెంట్ క్రియేటర్,ఇన్‌ఫ్లుయెన్సర్ దివ్య బొప్పన, ఫిలాంత్రపిస్ట్, కళా పోషకులు సుధా రెడ్డి, దివాని వ్యవస్థాపకురాలు,క్రియేటివ్ డైరెక్టర్ సాన్యా ధీర్, తదితరులు పాల్గొన్నారు. హైదరాబాద్ నవాబుల వారసత్వం నుంచి ప్రేరణ పొందిన ప్రత్యేక వస్త్ర శ్రేణిని ప్రదర్శించారు. ఈ సందర్భంగా దివాని వ్యవస్థాపకురాలు,క్రియేటివ్ డైరెక్టర్ సాన్యా ధీర్ మాట్లాడుతూ భవిష్యత్తు తరాలకు అందించగలిగే గొప్ప బహుమతి ఏదైనా ఉందంటే,అది మన గతమేనన్నారు. ఈ స్టోర్ ద్వారా ఈ ఆలోచనకు ప్రాణం పోయాలనుకున్నామని చెప్పారు. ఇక్కడ వారసత్వాన్ని భద్రపరచబడటమే కాకుండా, పునర్నిర్మించబడిందని తెలిపారు. స్టోర్ వాస్తుశిల్పం నుంచి సీలింగ్,ప్యానెలింగ్‌పై చేసిన క్లిష్టమైన జర్దోజీ పని వరకు ప్రతి అంశం కూడా గతాన్ని భవిష్యత్తుకు చేరువ చేయాలనే మా నిబద్ధతకు నిదర్శనమన్నారు. హస్తకళ,ఫ్యాషన్, సంస్కృతి ఒక దానితో ఒకటి కలిసి సాగుతాయన్నారు. దక్కన్ సంస్కృతి,నవాబీ వారసత్వంతో ముడిపడి ఉన్న ఖడా దుపట్టా,ఫర్షీ ఘరారా వంటి ఐకానిక్ వస్త్రాలను ఆధునిక హంగులతో ఈ సరికొత్త స్టోర్ ద్వారా హైదరాబాద్ నగర చారిత్రక సౌందర్యానికి పట్టం కట్టింది. ఇది కేవలం వ్యాపార విస్తరణ మాత్రమే కాదు, భారతీయ ఫ్యాషన్ రంగంలో బలమైన ముద్ర వేసింది. హ్యాబిటాట్ ఆర్కిటెక్ట్స్ రూపొందించిన ఈ స్టోర్ వారసత్వ హస్తకళలను ఆధునిక వాస్తుశిల్పంతో రూపొందించబడింది. ఇక్కడ సంప్రదాయం,ఆధునికత పక్కపక్కనే కొలువై ఉన్న అనుభూతి కలుగుతుంది. ఈ కొత్త ప్రాంగణం కేవలం ఒక బొటిక్ లాగా కాకుండా, రాజసం ఉట్టిపడే కౌతుర్ సెలూన్ వలే ఉంటుంది. డార్క్ టింబర్, క్లాసికల్ ఆర్చ్‌లు, క్రిస్టల్ షాండ్లియర్లతో కూడిన ఈ స్టోర్ అద్భుతమైన వైభవాన్ని ప్రదర్శిస్తోంది. ఐకానిక్ వస్త్రాలను తిరిగి ప్రాచుర్యంలోకి తెచ్చింది. ఖడా దుపట్టా ఇది విలక్షణమైన ఆకృతి,శిల్పకళా సౌందర్యంతో కూడినది. భారీ జర్దోజీ పని తనంతో అద్భుతంగా ఉంది. ఫర్షీ ఘరారా రాజసం ఉట్టిపడే ఈ వస్త్రాన్ని సంప్రదాయ తుక్డి చట్టా-పట్టి పద్ధతులలో, క్లిష్టమైన ఎంబ్రాయిడరీతో పునఃసృష్టి చేసింది. ఈ కలెక్షన్ వారసత్వ కళా నైపుణ్యాలైన కుట్కీ, మోతీచూర్, ఫరిషా,పురాతన నేత రకమైన రంగత్ వంటి వాటిని మళ్ళీ పరిచయం చేస్తోంది. వీటిలోని సున్నితత్వాన్ని దెబ్బ తీయకుండా, అత్యంత కచ్చితత్వంతో వీటిని పునఃసృష్టి చేశారు. ప్రతి వస్త్రం కూడా స్వచ్ఛమైన రాగి,వెండి, బంగారు జరీతో చేతితో నైపుణ్యంగా రూపొందించబడింది. ఇది కారిగరీ (హస్తకళ) పట్ల దివానికి ఉన్న అంకితభావాన్ని చాటిచెబుతోంది.

# సర్పంచులు గ్రామాభివృద్ధికి కృషి చేయాలి

## -జిల్లా కలెక్టర్ దీపక్ తివారి




**వికారాబాద్ ప్రతినిధి, మార్చి 28(ప్రజాజ్యోతి):** గ్రామ పంచాయతీలను ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు ప్రజా ప్రతినిధులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి సూచించారు. మధుగుల్ చిట్టంపల్లి డిపిఆర్సి భవనంలో నూతన సర్పంచులకు ఐదు రోజులపాటు నిర్వహించిన శిక్షణ శిబిరం శనివారం ముగిసింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాభివృద్ధిలో సర్పంచుల పాత్ర కీలకమని తెలిపారు. పన్నుల వసూలు, ఆర్థిక వనరుల పెంపుతో సీసీ రోడ్లు, పారిశుద్ధ్యం, తాగునీటి సమస్యలను పరిష్కరించవచ్చన్నారు. వేసవిలో నీటి సమస్యలు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. సామాజిక సమస్యలపై అవగాహన కల్పించడం, పాఠశాలల్లో డ్రాప్‌అవుట్ తగ్గించడం, అంగన్వాడీల పర్యవేక్షణపై దృష్టి పెట్టాలని అన్నారు. ఏప్రిల్ 2న గ్రామ సభలు నిర్వహించి సంక్షేమ పథకాలు అర్హులందరికీ చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం సర్పంచులకు శిక్షణ ధృవపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.



# వార్డును అన్నివిధాల అభివృద్ధి చేస్తా

## -సిసి రోడ్డు నిర్మాణం పనులను ప్రారంభించిన మున్సిపల్ చైర్ పర్సన్ నీరజ బాల్ రెడ్డి

**తాండూరు మార్చ్ 28 ప్రజా జ్యోతి :** –తాండూరు పురపాలక సంఘం పరిధిలోని 13వ వార్డు మిత్రనగర్ లో సిసి రోడ్డు నిర్మాణం పనులను తాండూరు మున్సిపల్ చైర్ పర్సన్ నీరజ బాల్ రెడ్డి స్థానిక కార్యకర్తల సమక్షంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తాండూరు ఎమ్మెల్యే సహకారంతో వార్డును అన్ని విధాల అభివృద్ధి చేస్తానని చెప్పారు. ప్రస్తుతం రూ10 లక్షల నిధులతో సిసి రోడ్డు నిర్మాణం, అలాగే సైడ్ డ్రైన్ కాలువ నిర్మాణం రూ. 5లక్షల నిధులతో అభివృద్ధి పనులను చేపట్టామని చెప్పారు. అదేవిదంగా వివిధ అభివృద్ధి పనుల కోసం కోటి యాభై లక్షల నిధులు విడుదల కానున్నట్లు చెప్పారు. గ్రీన్ సిటీ కాలనీ, మార్కండేయ కాలనీ, మిత్ర నగర్ తదితర కాలనీలలో పలు అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందని చెప్పారు. మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డ్ ల అభివృద్ధే ధ్యేయంగా ముందుకు వెళ్లడం జరుగుతుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు కరణం పురుషోత్తం రావు, కోకట్ గ్రామ సర్పంచ్ పబ్బన్ గారి రాజేందర్ రెడ్డి, ఉప సర్పంచ్ నరేష్, డిఈ కృష్ణ, ఏఈ గౌతమ్,స్థానిక నాయకులు తదితరులు ఉన్నారు.



# బషీరాబాద్ బాయ్స్ హై స్కూల్ లో ఆర్ వై ఎల్ వై ప్రోగ్రాం నిర్వహణ

**-విద్యార్థులకు అవగాహన**

**-మీ బంగారు భవిష్యత్తును పాడు చేసుకోవద్దు**

**-ఎస్ఐ శ్రీశైలం యాదవ్**

**బషీరాబాద్ మార్చి 28 ప్రజాజ్యోతి** బషీరాబాద్ మండల కేంద్రంలో బాయ్స్ హైస్కూల్లో శనివారం రోజు విద్యార్థులకు ఆర్ వై ఎల్ వై కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బషీరాబాద్ ఎస్ఐ శ్రీశైలం యాదవ్ హాజరై విద్యార్థులకు రోడ్డు ప్రమాదాల, సైబర్ నేరగాళ్లు, డ్రగ్స్ గురించి కొన్ని మార్గదర్శకాలు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని తమ లక్ష్యాలను సాధించాలని సూచించారు. భవిష్యత్తులో మంచి పౌరులుగా ఎదగడానికి ఇటువంటి కార్యక్రమంలో ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. మీ తల్లిదండ్రులు మీ పైన ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. మంచిగా చదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని అన్నారు. రోడ్డు భద్రత గురించి రోడ్డుపై బైకు తీసుకొని వెళ్లేటప్పుడు విద్యార్థులు యువకులు కానీ వేగం కన్నా ప్రాణం మిన్నానే అనే సూక్తిని మనం జ్ఞాపకం పెట్టుకొని వెళ్లాలని సూచించారు.



మొబైల్ ఫోన్లో సైబర్ నేరగల ద్వారా ఓటిపిలతో జాగ్రత్త సూచించాలి. విద్యార్థులు యువకులు డ్రగ్స్, మద్యం వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి మీ బంగారు భవిష్యత్తును పాడు చేసుకోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ సంతోష్ కుమార్ పోలీస్ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా జుంటుపల్లి రామస్వామి దేవాలయంలో పెరుగు బసంతోత్సవం

**-రాత్రి ఘనంగా రథోత్సవం**



**యాలాల్,:(మార్చ్ 28) ప్రజా జ్యోతి** మండల పరిధిలోని జుంటుపల్లి శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయంలో పెరుగు బసంతోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. అక్కంపల్లి గ్రామనీకు చెందిన మహిళలు నృత్యాలు చేస్తూ భక్తులను ఆకట్టుకున్నాయి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారి దర్శనం చేసుకున్నారు. ఉత్సవంలో భాగంగా స్వామివారిని పుష్పాలతో సుందరంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అలంకరించిన రథంలో స్వామివారిని గ్రామ వీధులలో ఊరేగింపుగా తీసుకెళ్లారు. రాత్రి రథోత్సవాన్ని చూసేందుకు భక్తులు భారీగా హాజరై భక్తి గీతాలు, నామస్మరణతో పాల్గొన్నారు. గ్రామ ప్రజలు, యువకులు, భక్తులు ఉత్సవ ఏర్పాట్లలో చురుకుగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికారులు తగిన భద్రతా ఏర్పాట్లు చేశారు. ఈ పెరుగు బసంతోత్సవం భక్తులలో భక్తి భావాన్ని పెంపొందించడంతో పాటు గ్రామంలో ఉత్సాహభరిత వాతావరణాన్ని సృష్టించింది.



# కన్న తండ్రినే హతమార్చిన కుమారుడు

**-అంతకున్ని రిమాండ్ కు తరలించిన పోలీసులు**

**-పెద్దేముల్ మండలం బాయిమీది తండాలో ఘటన**

**పెద్దేముల్ మార్చ్ 28 ప్రజా జ్యోతి :–** మద్యం మత్తులో భార్యాబిడ్డలను వేధిస్తున్నాడన్న ఆవేశంతో కన్న తండ్రిని హతమార్చి కుమారుడిని పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. విషయం తెలుసుకున్న రూరల్ సీఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి, స్థానిక ఎస్సై ప్రశాంత్ వర్ధన్ ఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. రూరల్ సిఐ తెలిపిన వివరాల ప్రకారం పెద్దేముల్ మండలం బాయిమీది తండాకు చెందిన రాథోడ్ లోక్య నాయక్ మద్యానికి బానిసై తరచుగా భార్య, చిన్న కుమార్తెను వేధిస్తుండేవాడని చెప్పారు. ఈ క్రమంలోనే శుక్రవారం ఉదయం లోక్య నాయక్ తన భార్య, కుమార్తెపై విచక్షణారహితంగా దాడి చేయడంతో భర్త వేధింపులు భరించలేక బిక్కి బాయి హైదరాబాద్‌లో ఉంటున్న తన కుమారుడు రాథోడ్ సునీల్ నాయక్ కు ఫోన్ ద్వారా జరిగిన విషయాన్ని వివిరించారని చెప్పారు. దీంతో హైదరాబాద్ నుండి సునీల్ నాయక్ స్వగ్రామానికి చేరుకుని జరిగిన ఘటనపై తల్లి, చెల్లెలిపై ఎందుకు దాడిచేస్నావంటూ



తండ్రిని నిలదీశాడు. ఈ క్రమంలోనే తండ్రీకొడుకుల మధ్య తీవ్ర వాగ్వాదం జరుగడంతో కోపోద్రిక్తుడైన కుమారుడు సునీల్ నాయక్ ఇంట్లో ఉన్న గొడ్డలిని తీసుకుని తండ్రి మెడ, దవడ, తల వెనుక భాగంలో బలంగా కొట్టడంతో తీవ్ర రక్తస్రావంతో అక్కడిక్కడే లోక్య నాయక్ రక్తపు మడుగులో కుప్పకూలీ పడిపోయి మృతి చెందాడని చెప్పారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు చెప్పారు.

# రుణాలను సకాలంలో చెల్లించాలి

**ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక మండల మహిళా సమైక్య**

**ఏపిఎం శ్రీనివాస్ రెడ్డి**

**కులకచర్ల మండలం మార్చి 28 (ప్రజా జ్యోతి)** కుల్కచర్ల మండలం అంతారం గ్రామంలో రుణాల రీకవరిలో భాగంగా సెర్ప్ ఏపీఎం శ్రీనివాస్ రెడ్డి, సెర్ప్ సిబ్బంది పాల్గొన్నారు తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించాలని కులకచర్ల ఏపీఎం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం కులకచర్ల మండల అంతారం, గ్రామంలో అంతారం, కులకచర్ల, పీరంపల్లి, క్లస్టర్ల సీసీలు, వీవోఏల ఆధ్వర్యంలో బ్యాంకు ద్వారా, స్త్రీనిధి , ఇతర రుణాలు తీసుకున్న వారి దగ్గరకు వెళ్లి రుణాలు చెల్లిం చాలని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు వివిధ రకాలుగా తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించి తిరిగి కొత్తరుణాలను పొందాలని అన్నారు. తీసుకునే రుణాలను వారి ఆదాయాభివృద్ధి కార్యక్రమాలకు ఉపయోగించుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సూచించారు. స్త్రీనిధి ద్వారా తీసుకున్న రుణాలను కావాలని పెండింగ్ పెట్టకుండా ఎప్పటిక ప్పుడు రుణాలను చెల్లించి మళ్లీ తీసుకోవాలని తెలిపారు కార్యక్రమంలో సీసీలు, వీవోఏలు, సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు



# ఇండస్ట్రియల్ పార్క్ పేరుతో భూసేకరణకు వ్యతిరేకంగా రైతుల ఆవేదన

**-భూములను కాపాడాలని కోరుతూ కలెక్టర్‌కు వినతి పత్రం**



**పరిగి, మార్చి 28 (ప్రజాజ్యోతి):** ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు పేరుతో తమ భూములను స్వాధీనం చేసుకుంటున్నారని ఆరోపిస్తూ కాల్లాపూర్, రాపోల్ గ్రామాలకు చెందిన భూ బాధిత రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల వెలువడిన భూ సేకరణ ప్రక్రియపై ఆందోళన వ్యక్తం చేస్తూ వికారాబాద్ జిల్లా కలెక్టర్‌ను కలిసి తమ సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ, తమకు జీవనాధారం అయిన భూములను తీసుకుంటే కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి వస్తుందని తెలిపారు. వెంటనే ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటును నిలిపివేసి తమ భూములను కాపాడాలని కోరుతూ కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ప్రభుత్వం తమ సమస్యను సానుకూలంగా పరిశీలించి న్యాయం చేయాలని రైతులు విజ్ఞప్తి చేశారు.

# ఐనెల్లిలో సీతా రాములవారికీ ప్రత్యేక పూజలు

**-ఆంజనేయస్వామి ఆలయంలో సీతారామచంద్రమూర్తికి పట్టాభిషేకం**

**-సీతారాములవారిని దర్శించుకున్న భక్తులు**



తాండూరు మార్చ్ 28 ప్రజా జ్యోతి:– తాండూరు మండలం ఐనెల్లి గ్రామంలోని శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో ఏర్పాటుచేసిన సీతారాముల వారి పట్టాభిషేక కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన భక్తులు సీతారామచంద్ర మూర్తిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ఉత్సవాలను పురస్కరించుకొని గ్రామానికి చెందిన చాకలి పార్వతమ్మ కుటుంబ సభ్యుల తరపున రూ 1లక్ష రూపాయల విలువ చేసే బేంచీలు, మైక్ సెట్టును విరాళంగా అందజేయగా అంజిలప్ప, ఉల్లి వెంకటప్ప, శ్రీనివాస్ లు విరాళం అందజేసినట్లు స్థానిక భక్తులు చెప్పారు. విరాళ దాతలను శాలువతో సన్మానించారు. ఈ వేడుకలలో గ్రామ పెద్దలు రామకృష్ణారెడ్డి, డి మాధవ రెడ్డి, స్థానిక సర్పంచ్ గోపాల్, ఉప సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి , కాంగ్రెస్ నాయకులు హరీశ్వర్ రెడ్డి, జైపాల్ రెడ్డి, కాంట్రాక్టర్ రవి, రామలింగారెడ్డి, మాజీ సర్పంచ్ గోపాల్, నరేందర్ రెడ్డి, పలువురు మహిళా భక్తులు స్థానిక యువకులు పాల్గొన్నారు.

# పరిగి కోర్టులో నేషనల్ లోక్ అదాలత్: 458 కేసులు పరిష్కారం




**పరిగి, మార్చి 28 (ప్రజా జ్యోతి):** పరిగి కోర్టు ఆవరణలో శనివారం నిర్వహించిన నేషనల్ లోక్ అదాలత్ కార్యక్రమం విజయవంతంగా జరిగింది. లోక్ అదాలత్ కమిటీ చైర్మన్ కమ్ జూనియర్ సివిల్ జడ్జి నాగుల శిల్పా ఆధ్వర్యంలో వివిధ రకాల కేసులను పరిష్కరించారు. క్రిమినల్ కంప్రమైస్ కేసులు 44, సీసీ అడ్మిషన్ కేసులు 54, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు 347, సివిల్ కేసు 01, ఎక్సైజ్ కేసులు 05, ఎంసీ 01, డీవీసీ 01, ఎన్ఐ యాక్ట్ కేసులు 05 సహా మొత్తం 458 కేసులు పరిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అడ్వకేట్లు లింగం పి. శ్రీనివాస్ రెడ్డి, వెంకట్రాములు, ఎ.జి.పి. బలముకుందం, ఎన్. శ్రీనివాస్ యాదవ్, ఈ. రాజేందర్ గౌడ్, ఎస్. శ్రీనివాస్ రెడ్డి, జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. అలాగే సీనియర్, జూనియర్ న్యాయవాదులు, లోక్ అదాలత్ సిబ్బంది మోహన్, అకాంక్ష, రాములు పాల్గొన్నారు.